# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
3-2-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 315

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## వేలకోట్లు కూడాబెడితే ప్రశ్నించవద్దా



అడ్డంగా సంపాదించి.. అధికార దుర్వినియోగం చేసి

బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ సిఎం రేవంత్

రావినారాయణరెడ్డి లాంటి నేతలు అరుదని కితాబు

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబం అనుభవించి, అక్రమంగా సంపాదించిందని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు, వేల కోట్ల వ్యాపారాలు మీకెలా వచ్చాయి..? బీఆర్ఎస్ నేతలు చేయాల్సిన తప్పులన్నీ చేశారు. నేరాలు చేస్తాం.. ప్రశ్నించవద్దని మీరెలా అంటారు? అక్రమ మార్గాలు ఎంచుకున్నప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా

2లో



## బుల్లెట్ ట్రైన్ హబ్‌గా హైదరాబాద్

భారత్ సరిహద్దుల్లోకి చైనా చొరబాట్లు

ఆర్మీ మాజీ చీఫ్ నరవణెళి పుస్తకంలో వెల్లడి

సభలో మాట్‌అలాడకుండా అడ్డుకున్నారు: రాహుల్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి: భారత సరిహద్దుల్లోకి చైనా సైన్యం చొరబడుతోందనే

## పట్టణాల్లో కాంగ్రెస్‌నే గెలిపించండి

- బిఆర్ఎస్‌ను ఓడిస్తేనే అభివృద్ధి సాధ్యం
- బిజెపికి 8మంది ఎంపిలున్నా రాష్ట్రానికి శూన్యం
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపు

**జయశంకర్ భూపాలపల్లి,(క్రైమ్ మిర్రర్):** రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టణ ప్రాంత ప్రజలకు ఒరిగిందేమీ లేదని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు.



## ఫోన్ ట్యాపింగ్ దుశ్చర్యలు బయటపడాల్సిందే

దోషులు ఎవరో తేల్చాల్సి ఉంది

ఎవరిపైనా కక్షసాధింపు చర్యలు లేవు

మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ

- మిగతా 2వ పేజీలో

రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి

# వైకాపా కుట్రలు

అలజడి సృష్టించేందుకే ఆ పార్టీ నేతలు బూతులు



- ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ.. మనకీ తేడా ఉండదు
- లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా అడ్డంగా దొరికిపోయింది
- అందుకే ఫ్రస్టేషన్‌లో నానా యాగీ చేసే ప్రయత్నాలు
- వైకాపా కుట్రలతో టీడీపి నేతలు జాగ్రత్తగా ఉండాల్సిందే
- పార్టీ నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైకాపా కుట్రలు పన్నుతోందని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. అధికారం కోల్పోయామనే అసహనంతోనే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోందని.. అలజడి సృష్టించేందుకే ఆ పార్టీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో సీఎం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. హింస, విధ్వంసం, అవినీతి పునాదులపై వైకాపా పుట్టింది. ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ.. మనకీ తేడా ఉండదని చంద్రబాబు అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా అడ్డంగా దొరికిపోయింది. రాష్ట్ర ప్రజలంతా ఆ పార్టీని ఛీదరించుకుంటున్నారు. చేసిన పాపాలను దారిమళ్లించాలనేది వైకాపా కుట్ర. పెట్టుబడులు సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నదే మన ప్రధాన అజెండా.

మిగతా 2లో



# సిట్ చీఫ్ సజ్జనార్ వ్యాఖ్యలు సరికాదు

చట్టవిరుద్ధ ఫోన్ ట్యాపింగ్ అని ఎలా ప్రకటిస్తారు

ఇది పోలీస్ మాన్యువల్‌కు వ్యతిరేకం అని తెలియదా

కెసిఆర్ విచారణ తరవాత ప్కటనపై హరీష్ రావు అభ్యంతరం

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** చట్టవిరుద్ధ ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్ విచారణ ముగిసిందని నగర పోలీస్ కమిషనర్, సిట్ ఇన్‌ఛార్జ్ సజ్జనార్ చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు సీరియస్ అయ్యారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం విచారణలోనే ఉన్నప్పుడే ఇల్లీగల్ అని ఎలా తేల్చేశారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఇల్లీగల్ అవునా కాదా అనేది ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టం నిర్ణయాంచాల్సి ఉంటుందని తెలిపారు. ఈ వ్యాఖ్యలను కోర్టు ధిక్కరణ కింద పరిగణించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై విచారణ కొనసాగుతున్న దశలోనే దీనిని అక్రమంగా పేర్కొనడం చట్ట విరుద్ధమని హరీశ్‌రావు తెలిపారు.

మిగతా 2లో

## కవిత వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందన

కేటీఆర్ మాటలు రాచరికపు పోకడలకు నిదర్శనంగా ఉన్నాయన్న కవిత

కవిత గురించి స్పందించాల్సిన అవసరం లేదన్న కేటీఆర్

ప్రతి వ్యాఖ్యకు కౌంటర్ ఇవ్వాల్సిన అవసరం లేదని వ్యాఖ్య





## వికసిత భారత్ లక్ష్యానికి అనుగుణంగా బడ్జెట్

పోలవరం ప్రాజెక్టుకు రూ.3 వేల కోట్లకు పైగా నిధులు

గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల కోసం రూ.500 కోట్లు

బడ్జెట్‌పై ఎంపి పురందేశ్వరి వ్యాఖ్య

కులం కాదు..గుణం చూసి

# ఓటేయండి

2లో

మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** మున్సిపల్ ఎన్నికల్లో కులం కాదని.. గుణం చూసి ఓటేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. పైసలు కాదని.. పని చేసేవారికి ఓటు వేయాలని సూచించారు.



2లో



## గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్

బూటకపు హామీలు - మోసపూరిత వాగ్దానాలు

ఛార్జ్‌షీట్ విడుదల చేసిన బిజెపి చీఫ్ రామచంద్రరావు

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ఓట్లు దండుకున్నదే కానీ ప్రజలకు చేసిందేమీ లేదని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విమర్శించారు.



## కులం కాదు..గుణం చూసిఓటేయండి

మంచి అభ్యర్థులు ఏ పార్టీ నుంచి పోటీ చేసినా ఓటు వేయాలని కోరారు. తెలంగాణ జాగృతి తరఫున మంచి అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తున్నారని కవిత పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో సోమవారం మీడియాతో కవిత మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్ టార్గెట్‌గా విమర్శలు చేశారు. మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎవరు నిలబడ్డ కారు గుర్తుపై ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారని ప్రస్తావించారు. చెడ్డ వాళ్లకి ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారా అని ప్రశ్నించారు. కేటీఆర్ మాటలు నియంతృత్వం, రాచరికపు పోకడలకు నిదర్శనమని విమర్శించారు. రేవంత్‌రెడ్డితో హరీశ్‌రావు కుమ్మక్కు అయి.. నాటకాలాడుతున్నారని కవిత విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఫెయిర్‌గా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై కేసీఆర్‌ని సిట్ విచారణకు పిలిచిందని ప్రస్తావించారు. ఈ కేసులో సిట్ విచారణకు పిలిస్తే ఎవరైనా పోక తప్పదని కవిత స్పష్టం చేశారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో తెలంగాణకు మోదీ సర్కార్ అన్యాయం చేసిందని కవిత విమర్శలు చేశారు. హైదరాబాద్‌లో వరుసగా అగ్నిప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రశ్నించారు. గంజాయి ముఠా దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీ ఫీజు సొంతంగా కట్టుకున్నారా..? ప్రభుత్వ సొమ్ముతో కట్టారా అని ప్రశ్నించారు.రేవంత్‌రెడ్డి ఈ విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ వెళ్లి ఎన్ని ఎంఓయూలు చేసుకున్నారని నిలదీశారు. ఫేక్ కంపెనీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకుందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ఫేక్ ఎంఓయూలపై యువత దృష్టి పెట్టాలని సూచించారు. ఫేక్ ఎంఓయూలపై జాగృతి పోరాటం చేస్తుందని కవిత పేర్కొన్నారు.

## వేలకోట్లు కూడాబెడితే ప్రశ్నించవద్దా

విచారణ తప్పదని సీఎం స్పష్టం చేశారు. రావినారాయణ రెడ్డి స్మారక కార్యక్రమంలో సిఎం మాట్లాడారు. రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో తాము పనిచేస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అమరవీరుల స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రావి నారాయణరెడ్డి పురస్కారాన్ని జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి సీఎం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. నిజాం పాలకులకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి పోరాటం చేశారు. నాడు ప్రజల కష్టాలు, రాచరిక పోకడలు, అరాచక చర్యలపై పోరాడారు. 500 ఎకరాల భూమిని పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారు. స్వేచ్ఛను హరించి, హక్కులకు భంగం కలిగిస్తే తిరుగుబాటు వస్తుంది. ప్రజల తిరుగుబాటు సాయుధ పోరాటంగా మారుతుందని ఆయన చాటి చెప్పారు. 60 ఏళ్లు వచ్చేసరికి రాజకీయ పదవీ విరమణ చేసిన గొప్ప నాయకుడు రావి నారాయణరెడ్డి. ప్రజల నుంచి తిరస్కారం పొందినా.. నేటి నేతలకు పదవీ వ్యామోహం పోవడం లేదు. రావి నారాయణ రెడ్డి నేషనల్ అవార్డు పొందడం ఎంతో గొప్పదిగా భావిస్తానని అవార్డు గ్రహీత జస్టిస్ సుదర్శన్ రెడ్డి అన్నారు. రావి నారాయణ రెడ్డి నిత్య చైతన్య స్ఫూర్తి అని కొనియాడారు. సొంత ఆస్తులను ప్రజలకు పంచిన మహానుభావుడని ప్రశంసించారు.

## ఫోన్ ట్యాపింగ్ దుశ్చర్యలు బయటపడాల్సిందే

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. చట్టం తన పని తాను చేస్తుందని స్పష్టం చేశారు. భార్యాభర్తల సంభాషణలు వినే దుశ్చర్యకు పాల్పడితే విచారణ జరపాలా వద్దా అని ప్రశ్నించారు. తప్పుచేసి మాపైనే అభియోగాలు మోపుతున్నారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎవరి మీదా కక్ష సాధింపు ఆలోచన లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రాష్ట్రానికి చెడ్డపేరు తెచ్చిందన్నారు. సాధారణంగా ఉగ్రవాదులు, ఆటంకవాదుల ఫోన్లను ట్యాప్ చేస్తారని.. కానీ ఇక్కడ నాయకులు, జడ్జిలు, వ్యాపారవేత్తల ఫోన్లనే ట్యాప్ చేశారని చెప్పారు. ఆధారాలు లభించిన నేపథ్యంలో విచారణ జరుగుతోందని తెలిపారు.ఫోన్ ట్యాపింగ్ ఎవరు చేశారు? ఎందుకు చేశారో.? తేల్చాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. బీజేపీ నేతలు బండి సంజయ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ధర్మపురి అర్వింద్ ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేయాలని డిమాండ్ చేశారని ప్రస్తావించారు. వారి కుటుంబ సభ్యులు ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బీజేపీ నేతలు చెబుతున్నారన్నారు. ఈ నీచానికి ఎవరు ఒడిగట్టారో విచారణ జరిపిస్తున్నామని తెలిపారు. దుశ్చర్యకు పాల్పడ్డవారికి శిక్ష తప్పదని హెచ్చరించారు.

## కవిత వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందన

కేటీఆర్ మాట్లాడుతున్న మాటలు రాచరికపు పోకడలకు, నియంతృత్వానికి నిదర్శనంగా ఉన్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎవరు నిలబడ్డా... కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కేటీఆర్ అంటున్నారని... మున్సిపల్ ఎన్నికల్లో గుణం చూసి ఓటు వేయాలని చెప్పారు. పని చేసే వాళ్లకు, మంచి అభ్యర్థులకు మాత్రమే ఓటు వేయాలని అన్నారు. చెడ్డ వాళ్లకు ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారా? అని ప్రశ్నించారు. జాగృతి అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తారని తెలిపారు. కవిత వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ... కవితపై బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే చర్యలు తీసుకుందని అన్నారు. ఆమె గురించి తాను ప్రత్యేకంగా స్పందించాల్సిన అవసరం లేదని చెప్పారు. రాజకీయాల్లో రోజూ ఎంతో మంది మాట్లాడుతుంటారని... ప్రతి వ్యక్తికి, ప్రతి వ్యాఖ్యకు కౌంటర్ ఇవ్వాల్సిన అవసరం లేదని అన్నారు.

## గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్

ఈ మేరకు రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై రాంచందర్ రావు నిప్పులు చెరిగారు. సోమవారం హైదరాబాద్‌లోని హోటల్ పీపుల్స్ ప్లాజాలో 'బూటకపు హామీలు – మోసపూరిత వాగ్దానాలు' అంటూ కాంగ్రెస్ అరాచక, అవినీతి పాలనపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు ఛార్జ్‌షీట్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ బూటకపు హామీలు, మోసపూరిత వాగ్దానాలు, సేవ్ తెలంగాణ, ఓట్ బీజేపీ థీమ్‌తో ఈ ఛార్జ్ షీట్‌ను విడుదల చేశామన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వలేని పరిస్థితుల్లో రేవంత్ ప్రభుత్వం ఉండటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1000 కోట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని.. కానీ నేటికి ఒక్క పైసా కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ పథకం కింద వేల కోట్ల రూపాయిల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో విద్య, వైద్యం పూర్తిగా కుంటుపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటీ సంపూర్తిగా అమలు కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్దిదారులకు అందుతున్నాయని.. తద్వారా లక్షలాది మంది లబ్ది పొందుతున్నారని వివరించారు. షో పుటప్ తప్ప.. రాష్ట్రంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు లేదంటూ రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఓట్ల కలెక్షన్ల కోసమే ఇందిరమ్మ ఇళ్లు అంటూ ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీలకు చేసిందేమిటో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. 7 మున్సిపల్ కార్పొరేషన్లలో టాక్సీల పేరు మీద భారీ కుంభకోణం జరుగుతోందని విమర్శించారు. దీనిలో రూ. 250 కోట్లకుపైగా కుంభకోణం జరిగిందని వివరించారు. మున్సిపాలిటీలకు వచ్చే నిధుల్లో ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నవేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో రహదారులన్నీ అధ్వానంగా మారాయని.. నిత్యం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో క్రైమ్ విపరీతంగా పెరిగిపోయిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయిందన్నారు. డ్రగ్స్‌కు కేంద్రంగా తెలంగాణ మారిపోయిందంటూ మండిపడ్డారు.హిందూ దేవాలయాలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. చివరకు దేవాలయాల భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. కమిషన్, కాంట్రాక్ట్, కరప్షన్ ప్రభుత్వమని అభివర్ణించారు. ఇది 40 పర్సెంట్ కమిషన్ ప్రభుత్వమని వ్యంగ్యంగా అన్నారు. తమ ఫోన్లు ట్యాపింగ్ చేసి.. తమపైనే కేసులు పెట్టారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ చేయవలసిన అవసరం ఎందుకొచ్చిందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తొలుత బీజేపీ నేతల ఫోన్లనే ట్యాపింగ్ చేశారని గుర్తు చేశారు. సేవ్ తెలంగాణ.. ఓట్ బీజేపీ నినాదంతో ప్రజల్లోకి వెళ్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఆలోచించాలని, గతంలో రెండు పార్టీలకు అవకాశం ఇచ్చారని.. ఒకసారి బీజేపీకి కూడా అవకాశం

### రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి

# వైకాపా కుట్రలు

అది వైకాపా నేతలకు నచ్చడం లేదు. అందుకే అడ్డుకునేందుకు కుట్రలకు పాల్పడుతున్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతాం. తెదేపా కార్యకర్తలు సంయమనం పాటించేలా మంత్రులు, నేతలు బాధ్యత తీసుకోవాలి. కార్యకర్తలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వైకాపా ట్రాప్‌లో పడొద్దు. అలా జరగకుండా పార్టీ నేతలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇకపోతే రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న తాజా పరిణామాలు, శాంతిభద్రతల అంశం, పాలనలో మార్పులు వంటి విషయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన తాజా ట్వీట్ చర్చకు దారితీసింది. వైసీపీపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్ర పునర్నిర్మాణాన్ని జీర్ణించుకోలేక వైసీపీలో ఫ్రస్టేషన్ పెరిగిందని చంద్రబాబు విమర్శించారు. ÷ూజకీయాలను నేరమయం చేయడమే వైసీపీ సిద్ధాంతమని, వారి పాలనలో చట్టవిరుద్ధ పాలనకు అనేక ఉదాహరణలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. జగన్ హయాంలో చట్టాన్ని పక్కనపెట్టి, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో జరిగిన అనేక అక్రమాలు, చట్టవిరుద్ధ చర్యలే దీనికి నిదర్శనమని ప్రస్తావించారు. ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ జగన్ పాలన కొనసాగిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సీఎం చంద్రబాబు తన ట్వీట్‌లో రూల్ ఆఫ్ లా గురించి ప్రధానంగా ప్రస్తావించారు. 2024 తర్వాతే రాష్ట్రంలో నిజమైన చట్టపాలన అమలవుతోందని స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో చట్టం పేరుకే ఉండేదని అధికారమే అన్నింటికీ ఆధారంగా మారిందని విమర్శించారు. ప్రజలకు న్యాయం అందాలంటే రాజ్యాంగమే సుప్రీమ్‌గా ఉండాలని, అదే తమ ప్రభుత్వ విధానమని చంద్రబాబు స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే అధికారం ఎవరికీ లేదని, అది ఏ పార్టీకి చెందిన వారైనా సరే చర్యలు తప్పవని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో శాంతిభద్రతలు మెరుగుపడ్డాయని చంద్రబాబు అభివర్ణించారు. గతంలో క్షీణించిన శాంతిభద్రతల పరిస్థితిని పునరుద్ధరించామన్నారు. ప్రజల భద్రత, ప్రశాంత వాతావరణం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని ఉద్ఘాటించారు. శాంతిభద్రతలను ఉల్లంఘించే ప్రయత్నాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని కూడా ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో జరుగుతున్న పునర్నిర్మాణ పక్రియను చూసి వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారని సీఎం విమర్శించారు. వారు విధ్వంసం చేసిన వ్యవస్థలను మళ్లీ నిర్మిస్తున్న తీరును చూసి అసహనంతో దూషణలకు దిగుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు సేవ చేయడం, వారికి సాధికారిత కల్పించడమే తమ ప్రభుత్వ సిద్ధాంతమని స్పష్టం చేశారు. ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ప్రభుత్వంపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. ప్రజలకు సేవ చేయటం, వారికి సాధికారిత కల్పించటమే తమ ప్రభుత్వ సిద్ధాంతమని తెలిపారు. పాలనలో పారదర్శకత, చట్టబద్ధత, బాధ్యతాయుత పాలన తమ లక్ష్యాలని స్పష్టం చేశారు. వైసీపీ నిజ స్వరూపం ఒక్కొక్కటిగా బయటపడుతుండటంతోనే ఆ పార్టీ నాయకులు అసహనంతో వ్యవహరిస్తున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సిట్ చీఫ్ సజ్జనార్ వ్యాఖ్యలు సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

కానీ ఈ తరహా వ్యాఖ్యలు సిట్ చీఫ్ సజ్జనార్ చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో న్యాయస్థానం తుది తీర్పు ఇచ్చే వరకు ఏ ఆరోపణను కూడా నేరంగా పరిగణించకూడదన్నది స్థిరమైన న్యాయసూత్రమని ఆయన స్పష్టం చేశారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లో భాగమైన డాక్టరిన్ ఆఫ్ ప్రిజంప్షన్ ఆఫ్ ఇన్నొసెన్స్ చెబుతుందని తెలిపారు. దర్యాప్తు చేయడమే పోలీసుల బాధ్యత తప్ప.. తీర్పు చెప్పే అధికారం వారికి లేదని వ్యాఖ్యానించారు..ఫోన్ ట్యాపింగ్ చట్టబద్ధమా? కాదా అన్నది భారత టెలిగ్రాఫ్ చట్టంలోని సెక్షన్ 5(2), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ అలాగే పీయూసీఎల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉందో లేదో న్యాయస్థానమే నిర్ణయించాల్సి ఉంటుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కేసీఆర్ సిట్ విచారణ పూర్తయ్యిందని చేసిన అధికారిక ప్రకటనలోనే అక్రమమం అని తేల్చడం సరికాదని అన్నారు. సిట్ చీఫ్ సజ్జనార్ వ్యాఖ్యలు దర్యాప్తు ఫలితంపై ముందస్తు అభిప్రాయంతో ఉన్నట్లు కనిపిస్తున్నాయని హరీశ్‌రావు తెలిపారు. ఇది ఆలిండియా సర్వీసెస్ (కండక్ట్) రూల్స్ 1968కు విరుద్ధమని అన్నారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నాయకుడికి సంబంధించి రాజకీయంగా సున్నితమైన అంశంలో ఇలాంటి వ్యాఖ్యలు రావడం ద్వారా దర్యాప్తులో నిష్పక్షపాతత్వంపై అనుమానాలను కలిగిస్తున్నాయని తెలిపారు. విచారణకు ముందే తప్పు జరిగిందనే భావన కలిగించేలా చేసిన ప్రకటనలు ప్రజలకు న్యాయవ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని అన్నారు. పోలీస్ కమ్యూనికేషన్లను రాజకీయ కథనాలను బలపరిచేందుకు ఉపయోగించరాదని స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థలు స్వతంత్రంగా, వృత్తిపరంగా చట్ట పరిధిలోకి లోబడే పనిచేయాలని హరీశ్‌రావు సూచించారు. పోలీసుల ప్రకటనల ద్వారా కాకుండా తీర్పులను కోర్టులు ఇవ్వాలని అన్నారు. రాజ్యాంగ పరిమితులను దర్యాప్తు సంస్థలు విస్మరిస్తే ప్రజాస్వామ్యం నిలవదని హెచ్చరించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్‌ను సీట్ చీఫ్ ఎందుకు గుర్తించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో హరీష్‌రావు ఒక పోస్టు పెట్టారు. పోలీసులకు దర్యాప్తు బాధ్యత మాత్రమే అప్పగించబడిందని, విచారణ దశలో ఏదైనా చర్యను చట్టవిరుద్ధమని ప్రకటించడానికి పోలీసులు న్యాయమూర్తులో లేదా న్యాయనిర్ణేతలో కాదని పేర్కొన్నారు.

## వికసిత భారత్ లక్ష్యానికి అనగుణంగా బ్జడెట్

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకునేలా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్జడెట్ ఉందని బిజెపి ఎంపి పురందేశ్వరి అన్నారు. కర్తవ్య స్ఫూర్తిని కొనసాగించేలా బడ్జెట్ ఉందని పేర్కొన్నారు. సోమవారం ఢిల్లీ వేదికగా మీడియాతో పురందేశ్వరి మాట్లాడారు. వరుసగా తొమ్మిది సార్లు బ్జడెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. దేశ ఆర్థికాభివృద్ధి కోసం 350 సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. దేశాన్ని నాల్గో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దక్కుతుందని ఉద్ఘాటించారు. పేదరికం నుంచి 25 కోట్ల మందిని బయటకు తీసుకువచ్చారని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.3 వేల కోట్లకు పైగా కేంద్ర ప్రభుత్వం నిధులిచ్చిందని పురందేశ్వరి వ్యాఖ్యానించారు. 'గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల కోసం రూ.500 కోట్లకుపైగా నిధులు ఇచ్చింది. అమరావతిలో మౌలిక వసతుల కోసం నిధులు కేటాయించింది. పోలవరం, అమరావతికి కలిపి రూ.3800 కోట్ల వరకు నిధులు వచ్చాయి. 16వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు రాష్ట్రాలకు నిధులు వస్తున్నాయి. రాష్ట్ర బడ్జెట్‌లోనూ జిల్లాల ప్రస్తావన ఉండదు. కానీ కేంద్ర బ్జడెట్‌లో రాష్ట్రాల వారీగా కాకుండా మంత్రిత్వ శాఖలకు కేటాయింపులు ఉంటాయి. ఆయా రాష్ట్రాలకు చెందిన మంత్రులను దృష్టిలో ఉంచుకుని.. అక్కడి పరిస్థితుల ఆధారంగా ప్రాజెక్టులకు నిధులు కేటాయించిందని పురందేశ్వరి అన్నారు. యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించేలా బ్జడెట్ ఉంది. ప్రపంచ అవసరాలకు సరిపడేలా మన దేశంలో

## బుల్లెట్ ట్రైన్ హబ్‌గా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

మాటలు తాను చెప్పినవి కావని, స్వయంగా ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణెళి తన పుస్తకంలో రాసినవేనని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తెలిపారు. వాస్తవాలు బయటకు రాకూడనే ఉద్దేశంతోనే ఆ పుస్తక ప్రచురణను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. జాతీయ భద్రతకు సంబంధించిన విషయాలు చెబుతాననే భయంతోనే లోక్‌సభలో తన ప్రసంగం మొదట్లోనే అడ్డుకున్నారని చెప్పారు. లోక్‌సభ వాయిదా పడిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మాజీ ఆర్మీ చీఫ్ పుస్తకం బయటకు వస్తే మన సైన్యాన్ని ప్రభుత్వ నేతలు ఎలా నిరాశపరుస్తున్నరనేది ప్రజలు తెలుసుకుంటారని చెప్పారు.మాజీ ఆర్మీ చీప్ తన దృష్టికోణాన్ని ఎందుకు చెప్పకూడదు? ఆయన ఏమి చెప్పి ఉంటారని ప్రభుత్వం భయపడుతోంది? అని రాహుల్ ప్రశ్నించారు. 'ప్రధాన మంత్రి గురించి, రాజ్‌నాథ్ సింగ్ గురించి పుస్తకంలో స్పష్టంగా రాశారని నేను చెప్పదలచుకున్నాను. ఒక ఆర్టికల్‌లో కూడా ఈ విషయం వచ్చింది. నేను ఆ ఆర్టికల్‌ను ప్రస్తావించాను. దాంతో నన్ను మాట్లాడకుండా అడ్డుకున్నారు. అసలు విషయాలు బయటకు వస్తాయనే భయమే అందుకు కారణం. మాజీ ఆర్మీ చీఫ్ తన పుస్తకంలో ఏమి రాశారో, ఆయనకు రాజ్‌నాథ్ సింగ్, ప్రధాని మోదీ ఏ ఆదేశాలు ఇచ్చారో, వారి మధ్య జరిగిన సంభాషణలు ఏమిటో సభలో చెప్పాలనుకున్నాను. కానీ రెండు,మూడు లైన్లు మాట్లాడగానే నన్ను ప్రసంగించకుండా అడ్డుకున్నారు' అని రాహుల్ తెలిపారు.

## పట్టణాల్లో కాంగ్రెస్‌నే గెలపించండి

పట్టణ ప్రజలకు న్యాయం జరగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ శాఖ బాధ్యతలను నిర్వహిస్తూ, పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు , సంక్షేమ పథకాల అమలుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని వివరించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తామని, మున్సిపాలిటీలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ పార్లమెంట్ సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను సాధించడంలో వారు పూర్తిగా విఫలమయ్యారని శ్రీధర్ బాబు విమర్శించారు. ఇంతమంది ఎంపీలు ఉండి కూడా నిధులు రాకపోవడం బాధాకరమని, ఇది రాష్ట్ర ప్రజలకు జరిగిన అవమానమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందని, పూర్తిగా నిరాశజనకంగా ఉందని ఆయన విమర్శించారు.

# బెదిరింపు రాజకీయాలతో అధికార పార్టీకి పతనం తప్పదు: బాల్క సుమన్

## క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్,సీపీఐ ఉమ్మడి ప్రచారం





**రామకృష్ణాపూర్ ఫిబ్రవరి 02 (క్రైమ్ మిర్రర్) :** అధికార పార్టీ చేస్తున్న బెదిరింపు రాజకీయాలు ఆ పార్టీకే నష్టం చేకూరుస్తాయని, భయపెట్టి ఓట్లు వేయించుకోవాలను కోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శించారు. సోమవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ మరియు సీపీఐ శ్రేణులతో కలిసి ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు.ముందుగా సీహెచ్‌పీ శివాలయంలో బాల్క సుమన్ ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్, సీపీఐ పార్టీల ముఖ్య నాయకులతో కలిసి బి-జోన్ సెంటర్ పరిధిలోని 3, 17, 18, 19 వార్డులలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కూటమి విజయానికి సహకరించాలని కోరారు.ప్రచారం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాల్క సుమన్ మాట్లాడుతూ అభివృద్ధిని ప్రజలకు వివరించి ఓట్లు అడగాలే తప్ప, అభ్యర్థులకు, కార్యకర్తల కు ఫోన్లు చేసి బెదిరించడం సరికాదన్నారు.బీఆర్ఎస్,సీపీఐ పొత్తుతో క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ స్థానాన్ని భారీ మెజారిటీతో కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.మంగళవారం అభ్యర్థులందరికీ బీ-ఫారాలను అందజేస్తామని వెల్లడించారు.ఉమ్మడి అభ్యర్థులు పోటీ చేసే స్థానాల్లో ఎలాంటి రెబెల్ అభ్యర్థులు ఉండరని, అందరూ సమన్వయంతో పనిచేస్తారని స్పష్టం చేశారు.ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి అధికార పార్టీ నాయకులు ఫోన్ బెదిరింపులకు దిగుతున్నారని, ఇలాంటి చర్యలు వారి నష్టానికే తప్ప లాభం చేకూర్చవని బాల్క సుమన్ అన్నారు.ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ నాయకులు రాజా రమేష్, క్యాతనపల్లి మున్సిపాలిటీ ఇంచార్జ్ పల్లె భూమేష్, సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు రామిడి కుమార్, మిట్టపల్లి శ్రీనివాస్, అక్బర్ అలీ, ఇప్పకాయల లింగయ్య, మాజీ కౌన్సిలర్లు పోగుల మల్లయ్య, జిలకర మహేష్, రేవెల్లి ఓదేలు, అలుగుల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.






## మున్సిపల్ పీఠం కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్ పోటా పోటీ

### బీఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థికి కాంగ్రెస్ అభ్యర్థి గట్టి పోటీ

**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల :** నేరేడుచర్ల మున్సిపాలిటీలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. చైర్మన్ పీఠమే లక్ష్యంగా హేమాహేమీలు పావులు కదుపుతుండటంతో పట్టణ రాజకీయాలు రసవత్తరంగా మారాయి.పురపాలికలో ఎవరు గెలుస్తారో ఎవరికి మున్సిపల్ పీఠం వరిస్తుందో అని పుర ప్రజలు జోరుగా చర్చించుకుంటున్నారు. నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించాయి. నేరేడుచర్ల మున్సిపల్ స్థానాన్ని జనరల్ రిజర్వేషన్ గా ప్రకటించడంతో గట్టి పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో నేరేడుచర్లలో మొత్తం 15 స్థానాలకు గాను కేవలం మూడు స్థానాలే జనరల్ రిజర్వేషన్ రాగా మూడు స్థానాలు గట్టి పోటీ నెలకొంది.టిఆర్ఎస్ పార్టీ నుంచి చైర్మన్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న దొండపాటి అప్పిరెడ్డి మూడవ వార్డు నుంచి పోటీకి నిలబడగా గెలుపు సునాయాసమే అనుకున్న ప్రస్తుతం అదే ఎక్కువగా ఉండి గత పాలక మండలి లో రెండు సంవత్సరాలు చైర్మన్ అభ్యర్థిగా ఉన్న బచ్చలకూరి ప్రకాష్ మంత్రి ఉత్తమ్ ఆశీస్సులతో బరిలోకి దిగుతుండగా పోటీ రసవత్తమైంది. అప్పిరెడ్డి సామాజిక వర్గం రెడ్డి కాగా , ప్రకాష్ దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకుడు దీనికి తోడు సామ్యూడిగా గతంలో చేసిన పనులకు గుర్తింపు గల నేతగా ఉండడంతో గట్టి పోటీ ఉండదనుకున్న స్థానంలో సైతం టిఆర్ఎస్ కు కష్టకాలం ఎదురుగా పోతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## భక్తురాలు పోగొట్టుకున్న పర్సును అప్పగించిన పోలీసులు

### 20 నిమిషాల్లో పర్సును కనుగొన్న పోలీసు బృందం

### హర్షం వ్యక్తం చేసిన భక్తురాలు



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 02 :** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనార్థం తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం కు చెందిన గోనం పూర్ణ సాయి శ్రీలక్ష్మి అనే భక్తురాలు ముందుగా పవిత్ర గోదావరి నది స్నాన ఆచరించడానికి పయనమై నదీ తీరాన బంగారం, ఫోను, నగదు కలిగిన పర్సును పెట్టి స్నానానికి వెళ్ళింది. తిరిగి వచ్చేసరికి పర్సు మాయం అవ్వడంతో పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు ఇచ్చింది. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు 20 నిమిషాలలో పర్సును కనుగొన్నారు. పర్సులో రెండున్నర కాసుల బంగారం, నగదు వ్యక్తిగత ఆధారిత కార్డులు, మోటరోలా సి 13 మొబైల్ ఫోన్ వంటివి ఉన్నాయి. ఈ పర్సును పట్టణ ఎస్సైలు స్వప్న, సతీష్ లో తమ చేతులు మీదుగా భక్తురాలు పూర్ణ సాయి శ్రీ లక్ష్మి కు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె హర్షం వ్యక్తం చేశారు.

**పాన్ షాప్ లపై పోలీసుల ఆకస్మిక తనిఖీలు**

భద్రాచలం పట్టణంలోని పలు పాన్ షాపులను భద్రాచలం పట్టణ ఎస్ఐలు స్వప్న, శ్యాం ప్రసాద్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాన్ షాపులలో అక్రమ మద్యం, గంజాయి చాక్లెట్స్, నిషేధిత గుట్కాలు వంటివి విక్రయిస్తున్నారనే అనుమానంతో ఈ తనిఖీలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అటువంటివి ఎవరైనా విక్రయిస్తే కటకటాల పాలు కావాల్సిందేనని అన్నారు. ప్రజలు కూడా సామాజిక బాధ్యతతో ఏమైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## దర్శకుడు శంకర్ మాతృమూర్తి మృతి కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్





**గండిపేట్ : (క్రైమ్ మిర్రర్ ):** ప్రేక్షకులను విశేషంగా అలరించిన జై బోలో తెలంగాణ సినిమా దర్శకుడు శంకర్ మాతృమూర్తి పరమపదించడంతో చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) చిత్రపురి కాలనీలోని డూప్లెక్స్ సముదాయంలో ఉన్న దర్శకుడు శంకర్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ దర్శకుడు శంకర్ తల్లి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి, శంకర్ కుటుంబానికి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దులిపాల సీతారాం , గుట్ట మీది నరేందర్, కుంభగళ్ళ ధనరాజు, బొమ్ము ఉపేందర్ నాథ్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు పట్లోల రూపా రెడ్డి, బొడ్డు శ్రీధర్, అందే లక్ష్మణరావు, సుమనలిని, షేక్ మొహమ్మద్ ఆరిఫ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## జర్నలిస్ట్ ఈశ్వరిని పరామర్శించిన టిజెఎఫ్ జర్నలిస్టుల బృందం



**క్రైమ్ మిర్రర్ ఖమ్మంప్రతినిధి: ఫిబ్రవరి 2:** అనారోగ్యంతో ఖమ్మం నగరంలోని ప్రశాంతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దక్ష టీవీ జర్నలిస్ట్ వంగూరు ఈశ్వరిని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టి జే ఎఫ్ జర్నలిస్టుల ప్రతినిధి బృందం సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈశ్వరికి అందుతున్న వైద్య సేవల గురించి అక్కడి వైద్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఈశ్వరి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఖమ్మం నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్ ఐదు వేల రూపాయల తన సొంత డబ్బులు ఆమెకు ఆర్థిక సహాయం చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో టీ యూ డబ్ల్యూ జే (టీ జే ఎఫ్) జిల్లా కార్యదర్శి చిర్రా రవి , జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు,ప్రశాంతి హాస్పిటల్ వైద్యులు బసవయ్య చౌదరి, హాస్పిటల్ ఇన్చార్జి మధు, జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్ , ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు యాలమందల జగదీష్, కరీష అశోక్, నాయకులు సాయి కార్తీక్ , కళ్యాణ్ ,జిల్లా నాయకులు కె.వి, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పి . పానకాలరావు, రేపాక యాదగిరి, సహాయ కార్యదర్శి ఉల్లోజు రమేష్, ప్రచార కార్యదర్శిలు నల్లమోతు శ్రీనివాస్ , కూరపాటి నరేష్, శేఖర్ ,పి. సతీష్ కుమార్ ఎస్ పి రావు, పాల్గొన్నారు.

## మునుగోడు శివశక్తి పీఠం సభ్యులకు అరుదయిన గౌరవం

### తమిళనాడు తిరుకోవిలూరులో సన్మానం



**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** మునుగోడు శ్రీ శ్రీశ్రీ ప్రాచీన శివరామ ఆలయం అర్చకబృందం ,శివశక్తి పీఠం సభ్యులకు తమిళనాడులోని తిరుకోవిలురులా విశ్వం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యములో 8 వ అంతర్జాతీయ ఆధ్యాత్మిక జ్యోతిష్య సదస్సులో ఉత్తమ పురస్కారాలు అందుకోవడం జరిగింది..శివశక్తి పీఠం వ్యవస్థాపకులు కొండోజు నవీన్ కుమార్ శివశక్తి పీఠం సభ్యులు శ్రీరామోజు మహేష్ కు స్మార్త శిరోమణి పురస్కారం,బొల్లోజు శ్రీకాంత్, తిరందాసు ప్రవీణ్ లకు స్మార్త రత్న పురస్కారాలు అందుకున్నారు.....,సామర్థ్యం మరియు అనుభవాన్ని బట్టి తగిన పురస్కారాలు అందుకున్నారు..దీనితో మునుగోడు గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు..

## గ్రంథాలయం ఏర్పాటు చేసే అభ్యర్థికే ఓటు వేయాలి

### అనుముల శ్రీనివాస్ ,ఛైర్మన్ ,విపంచి ఫౌండేషన్



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** తెలంగాణ వ్యాప్తంగా 116 మున్సిపల్ 7 కార్పొరేషన్ లలో ఈ నెల లో జరిగే ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ వార్డుల్లో ప్రచారానికి వెళ్ళినప్పుడు ఓటర్లకు మద్యం సీసాలు,డబ్బులు మరియు బహుమతులతో ప్రలోభ పెట్టకుండా తమ అభివృద్ధి కార్యక్రమాల్లో గ్రంథాలయాల ఏర్పాటు కూడా ఒక అంశంగా తమ మేనిఫెస్టోలో ఏర్పాటు చేయాలని, తమ వార్డుల్లో జ్ఞానాన్ని అందించే గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తామని ఓటర్లకు హామీ ఇవ్వాలి. అదేవిధంగా గెలిచిన అభ్యర్థులు తమ వార్డుల్లో ఉన్న కమ్యూనిటీ హాల్ లేదా పార్కుల్లో ఒక గ్రంథాలయం ఏర్పాటు చేయాలి.ఓటర్ల ఆరోగ్యం పాడు చేసే ప్రలోభాలకు లోనూ చేయకుండా జ్ఞాన తెలంగాణ నిర్మించడంలో పాలుపంచుకోవాలి. అదేవిదంగా ఓటర్లు కూడా తాము చెల్లిస్తున్న ఆస్తి పన్ను లో గ్రంథాలయ సెస్సు కూడా ఉంటుంది కాబట్టి వారి వద్దకు ఓటు అడగాడానికి అభ్యర్డులు వచ్చినప్పుడు తమ వార్డుల్లో గ్రంథాలయ ఏర్పాటు చేయమని అడగాలి. అదేవిదంగా గ్రంథాలయ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన వారికే ఓటు వేయాలని ఫౌండేషన్ ఛైర్మన్ అనుముల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మున్సిపల్,కార్పొరేషన్ ఎన్నికల్లో గెలిచిన కౌన్సిలర్లు చైర్మన్లు మరియు మేయర్లు గ్రంథాలయం ఏర్పాటు చేస్తే విపంచి ఫౌండేషన్ బృందం ద్వారా పుస్తకాలు మరియు సహాయ సహకారాలు అందిస్తామని, ఆసక్తి గలవారు 9010324446 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

# ఎడిటోరియల్



## వైసిపి గొంతు నొక్కడమే వారి లక్ష్యం

### తనను మట్టుపెట్టాలనే ఇంటిపై దాడికి తెగించారు

### మాజీమంత్రి జోగి రమేశ్ విమర్శలు

విజయవాడ,ఫిబ్రవరి 2: జోగి రమేష్ గొంతు నొక్కితే వైసీపీ గొంతు నొక్కినట్లు అవుతుందని.. తద్వారా పార్టీ శ్రేణులను భయపెట్టాలని కొందరు చూస్తున్నారని మాజీ మంత్రి జోగి రమేశ్ ఆరోపించారు. ఫేస్‌బుక్‌లో పోస్టులు పెట్టి దాడి చేయించారన్నారు. కొన్ని వందల మంది వచ్చి తన ఇంటిపై దాడి చేశారని జోగి రమేష్ చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారనే కారణంతో టీడీపీ శ్రేణులు ఇబ్రహీంపట్నంలోని మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటికి నిప్పంటించిన విషయం తెలిసిందే. ఈ ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఈ అంశంపై సోమవారం జోగి రమేష్ మీడియాతో మాట్లాడారు. టీడీపీ శ్రేణుల దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ దాడిని ప్రజాస్వామ్యంపై, బడుగు బలహీన వర్గాలపై జరిగిన దాడిగా చూడాలన్నారు. ప్లాన్ ప్రకారమే తన ఇంటిపై దాడి చేశారని ఆరోపించారు. తనపై దాడి చేయాలని, దాడి ముసుగులో తనను మట్టుబెట్టాలనే కుట్ర చేశారంటూ తీవ్ర ఆరోపణలు చేశారాయన. నిజంగా అలాంటి ఆలోచనే లేకపోతే.. ఇంతమందిని పోగుచేసి తన ఇంటిపై దాడి చేయించాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు జోగి. తప్పుడు కేసులతో తనను, తన తమ్ముడిని అరెస్టు చేసి హింసించారన్నారు. తాను తప్పు చేసి ఉంటే ఎలాంటి శిక్షకు అయినా సిద్ధమని జోగి స్పష్టం చేశారు.వైసీపీ జెండా పట్టుకోవడమే తన తప్పా అని ప్రశ్నించారు. అమెరికాలో ఇంజనీరింగ్ చేసి ఇక్కడికి వచ్చిన తన కొడుకును రెండు నెలల్లోనే అరెస్టు చేసి వేధించారని జోగి రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మీడియాతో మాట్లాడిన తాను అనకూడని మాటలు ఏమైనా అన్నానా అని ప్రశ్నించారు. 'మేం రాజకీయాల్లో ఉండకూడదా?.. ప్రజాస్వామ్యంలో మాట్లాడకూడదా?.. మీ అరాచకాలను ప్రశ్నించడం తప్పా?.. ఏపీలో రాచరిక వ్యవస్థ నడుస్తోంది' అంటూ మాజీ మంత్రి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## యూపి సిఎం యోగి సంచలన నిర్ణయం

### ఉద్యోగుల స్థిరచరాస్తుల వివరాలు సమర్పించాలని ఆదేశం



లక్నో,ఫిబ్రవరి 2 : ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆధిత్యనాథ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో అవినీతి రహిత పాలన దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉద్యోగుల స్థిర,చర ఆస్తులు అంటే ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి తరలించే వాహనాలు ఇతర ఆస్తులతో స్థిరాస్తులైన ఇళ్లు, స్థలాల వివరాలను అందించాలని సూచించారు. ఇందుకోసం మానవ్ సంపద పేరుతో ఓ పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 8,66,261 ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. డిసెంబర్ 31,2025 నుంచి జనవరి 31,2026 వరకు వారి ఆస్తుల వివరాల్ని పోర్టల్‌లో పొందుపరచాలని ఆదేశించారు. నిర్ధేశించిన గడువు లోపు ఆస్తుల వివరాలు అందించాలని, లేదంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చీఫ్ సెక్రటరీ ఎస్పీ గోయల్ పర్యవేక్షించాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సీఎం యోగి ఆధిత్యనాథ్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉద్యోగులు తమ తమ ఆస్తులు ఇవేనంటూ సంబంధిత ఆస్తుల వివరాల్ని మానవ్ సంపద్ పోర్టల్‌లో ఆధాలతో సహా అప్‌లోడ్ చేశారు. వారిలో 68వేల మంది ఉద్యోగులు వారి వివరాల్ని ఇవ్వలేదు. ఉద్యోగుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన యూపీ సీఎం వారి జనవరి జీతాల్ని నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగుల ఆస్తుల వివరాలు ఇచ్చే వరకు జీతాలు ఇవ్వకూడదని సంబంధిత శాఖ అధికారులకు స్పష్టం చేశారు. అంతేకాదు, ప్రమోషన్ల నిలిపివేయడం, వారిపై పెనాల్టీ విధిస్తామని హుకుం జారీ చేశారు.

## సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### ప్రయాణికుల ఆటోను ఢీకొన్న భారీ ట్రక్కు

### ఇద్దరు మృతి..పలువురికి గాయాలు

సంగారెడ్డి,ఫిబ్రవరి 2 :సంగారెడ్డి జిల్లాలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జహీరాబాద్-బీదర్ ప్రధాన రహదారిపై జరిగిన ఈ దుర్ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా, ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే న్యాల్‌కల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేశారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి, చనిపోయిన వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మామిడిగి సమీపంలోని జహీరాబాద్-బీదర్ రహదారిపై ఈ దుర్ఘటన జరిగింది. ప్రయాణికులతో నిండిన ఆటోను ఎదురుగా వస్తున్న ఒక భారీ ట్రక్కు ఢీకొట్టింది. ఢీకొట్టిన ధాటికి ఆటో నుజ్జునుజ్జయ్యింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. వీరిలో కమల (40) వడ్డీ గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ కాగా, అంబ్యానాయక్ (55) భోజ్యానాయక్ తండాకు చెందిన వ్యక్తి. ప్రమాద వార్త విని హుటాహుటీన ఘటనా స్థలానికి వచ్చిన మృతుల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. విధి నిర్వహణకు వెళ్తున్న అంగన్వాడీ టీచర్ కమల మృతి చెందడం ఆ గ్రామంలో విషాద ఛాయలు నింపింది. ప్రమాద సమయంలో ఆటోలో ఉన్న మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. వీరి పరిస్థితి విషమంగా ఉండటంతో స్థానికులు, పోలీసులు వెంటనే స్పందించి జహీరాబాద్, బీదర్ ఆసుపత్రులకు తరలించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో ట్రక్కు అదుపు తప్పి ఆటోపైకి దూసుకెళ్లినట్లు చెబుతున్నారు.

**మసిపూసి మారేడుకాయ చేయడమంటే ఇదే. దేశంలో ప్రజల ఆకలిబాధలను, పరిస్థితులను,రోదనలను పట్టించుకోకుండా బడ్జెట్ యధావిధిగా ప్రవేశ పెట్టారు. గత 9 ఏళ్లుగా నిర్మలా సీతారామన్ బడ్జెట్ వల్ల దేశంలో మార్పులు ఏమైనా వచ్చాయా అని చర్చిస్తే..వచ్చాయనే చెప్పాలి. దేశంలో ఆర్థిక మందగమనం సాగుతోంది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గింధి. నిత్యాసవర వస్తువులతో పాటు అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగాయి. ముఖ్యంగా ఔషధాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి.**

## మసిపూసి మారేడుకాయ !



కోవిడ్ తరవాత ధరలను పరిశీలిస్తే 200 నుంచి 500 శాతం వరకు ఔషధాల ధరలు పెరిగాయి. సామాన్యునులు వైద్యం చేయించుకునే మాటెలా ఉన్నా..మందులు కొనుక్కుని వేసుకునే దిక్కులేకుండా పోయింది. మరి బడ్జెట్ ప్రగతిశీలమైతే ఇవన్నీ ప్రభావం చూపాలి. చూపడం లేదంటే బడ్జెట్‌తో ప్రజలకు ఒరిగిందేమీ లేదని గుర్తించాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మార్పురావడం లేదు. ప్రజల చేతుల్లో డబ్బులు ఆడడం లేదు. సంపాదించింది తిండికి కూడా సరిపోవడం లేదు. ఇలా నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి సామాన్యులను నిజంగానే వంచించింది. ఒకదాని తరువాత ఒకటిగా చోటుచేసుకుంటున్న అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ ఆర్థిక సర్వే చేసిన హెచ్చరికలను సైతం బేఖాతరు చేసింది. కొద్దిమంది కోటీశ్వరుల ప్రయోజనాలను రక్షించేదిగా మాత్రమే బడ్జెట్ ఉంది. వరుసగా తొమ్మిదవసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలోఘనంగా చెప్పిన 'సంస్కరణల ఎక్స్‌ప్రెస్' నిర్దాక్షిణ్యంగా సగటుజీవి పైనుండి దూసుకెళ్ళింది. ఫలితం 53,47,315 కోట్ల రూపాయల బడ్జెట్ సామాన్యులను ప్రమాదంలోకి నెట్టింది. కార్పొరేట్లకు, కోటీశ్వరులకు రాయితీలు, వరాల వర్షం కురిపించి నప్పుడు గుర్తుకురాని ఆర్థిక క్రమశిక్షణ కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు, మధ్య తరగతి ప్రజానీకానికి మాత్రం గుర్తు చేశారు. దేశంలోని కోటానుకోట్ల జనానికి మేలు చేసేదిలా బడ్జెట్ లేదన్నది ముమ్మాటికీ నిజం. ప్రతిపక్ష సభ్యులు మొదలు, ఆర్థిక సంస్కరణ అభిలాషులు సైతం దీనిని అంగీకరిం చారు. ఫలితంగా వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, ఆరోగ్యం, సామాజిక సంక్షేమం ఇలా ఒకటేమిటి?అన్ని రంగాల సాధారణ ప్రజానీకానికి సంబంధించిన పథకాల కేటాయింపుల్లో కోతలు పడ్డాయి. చివరికి, మహిళా సంక్షేమం, అభివృద్ధి కోసం కేటాయించే 'జెండర్ బ్జడెట్'కూ నిధులలోనూ కోత పెట్టడం మోడీ సర్కారు తీరుకు నిదర్శనం. దీంతో రానున్న రోజుల్లోనూ నిరుద్యోగం, అధికధరలు, జీవన వ్యయాలు పెరగడం, ఉపాధి కోత వంటి కష్టాలు తప్పవన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. కేంద్రబడ్జెట్‌లో సామాన్యులకు నేరుగా ప్రయోజనం కల్పించే చర్యలు పెద్దగా లేవు. గత ఏడాదిలో ఆదాయ పన్ను, జీఎస్టీల్లో భారీ కోతలతో ఉపశమనం కల్పించిన ప్రభుత్వం ఈసారి వాటి జోలికి వెళ్లలేదు. అయితే పలు విభాగాల్లో మినహాయింపు లను ఇవ్వడం ద్వారా పరోక్షంగా సాయం చేసేందుకు ప్రయత్నించినట్లు చెప్పుకుంది. అయితే అది ఏమేర ప్రతిఫలిస్తుందన్నది చూడాలి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో.. మధ్య తరగతి వారు, చిన్న ఇన్వెస్టర్లకు పలు అంశాల్లో మినహాయింపులను ప్రకటించారు. వ్యవసాయం, విద్య, చిన్న పరిశ్రమలు, ఆరోగ్య రంగం, ÷నాన్షియల్ మార్కెట్లు, ఐటీ రంగం, రవాణా మౌలిక వసతులు, పర్యాటకం, క్రీడా రంగాల ద్వారా సామాన్యులకు పరోక్షంగా ప్రయోజనం కల్పించే చర్యలను మంత్రి వెల్లడించారు. పోటీతత్వం పెంచడంతోనే ఆర్థికవృద్ధిని వేగవంతం చేయగలమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఉత్పాదకతను, పోటీతత్వాన్ని పెంచడం ద్వారా నిలకడగల ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, వారి సామర్థ్యాలను మెరుగుపరచడం, ప్రతి కుటుంబం, సమాజం, ప్రాంతం వృద్ధికి వనరులు, అవకాశాలను పొందేలా చూడటం అనే మూడు 'కర్తవ్యాలు'ను ప్రభుత్వం చేపట్టిందని మంత్రి పేర్కొన్నా.. గత 9 ఏళ్లుగా ఇవేమీ కనిపించడం లేదు. ఏటా కొత్తకొత్త ప్రకటనలతో మభ్య పెట్టడం సాధ్యం కాదని పాలకుల తెలుసుకుంటే మంచిది. ఈ కర్తవ్యాలను సక్రమంగా నెరవేర్చడానికి సంస్కరణల ఎక్స్‌ప్రెస్ వేగంగా ముందుకు సాగుతుందని వ్యాఖ్యానించారు. గత 12ఏళ్ళుగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితమే ఈనాటి అనిశ్చిత పరిస్థితుల్లో కూడా నిలకడగల వృద్ధిని, ఆర్థిక సుస్థిరతను సాధించగలిగామని నిర్మలమ్మ చెప్పుకున్నారు. అయితే ఈ లెక్కలు దేనిని బేరీజు వేసుకుని చెప్పారన్నది అర్థం కావడం లేదు. గ్రామాలకు వెళితే ప్రజల జీవన పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుస్తాయి. వారికి ఇంకా ఉచిత బియ్యం అందిస్తున్నామంటే, వారి అర్థిక పరిస్థితిని గమనించవచ్చు. రైతులు ధాన్యం పండిస్తున్నా గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. తిండి గింజలు కొనుక్కోలేక సామాన్యులు విలవిల్లాడుతున్నారు. అయితే కేన్సర్ పేషెంట్లకు ఊరట కలిగించేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. కేన్సర్ చికిత్స కోసం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే అత్యావశ్యక ఔషధాలపై దిగుమతి సుంకాన్ని మినహాయిస్తారు. దీనిలో భాగంగా 17 రకాల ఔషధాలు ధరలు తగ్గుతాయి. అరుదైన వ్యాధుల చికిత్సకు ఉపయోగించే మరో ఏడు కీలక ఔషధాలపై కూడా దిగుమతి సుంకాలు తగ్గుతాయి. కేన్సర్ చికిత్సలో వాడే మందులు, ఇతర ఔషధాలు, ఆహార పదార్థాలు, పరికరాలపై కూడా సుంకాలు తగ్గుతాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఆకళింపు చేసుకోకుండా ఎన్ని బడ్జెట్లు ప్రవేశ పెట్టినా భారత పురోగతి కాగితాలకే పరిమితం అవుతుంది.

## మరింతగా దిగివస్తున్న బంగారం ధరలు

**24 క్యారెట్ల బంగారం ధర రూ.1,51,530కి చేరిక**

**22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,38,900**

**రూ.3 లక్షలకు చేరుకున్న కిలో వెండి ధర**



బంగారం, వెండి ధరలు పెట్టుబడిదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇటీవలి కాలంలో భారీగా పెరిగిన వెండి, బంగారం ధరలు గత నాలుగైదు రోజులుగా అంతే స్థాయిలో పతనమవుతున్నాయి. ఆల్ టైమ్ గరిష్టానికి చేరుకున్న బంగారం, వెండి ధరల్లో భారీగా లాభాల స్వీకరణ జరుగుతుండడమే దీనికి కారణంగా కనిపిస్తోంది. కొనుగోలుదారులకు ఆనందాన్ని కలిగించకున్నా కొంతమేర దిగివస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి సోమవారం ఉదయం 9:30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,51,530కి చేరింది. నిన్నటి ధరతో పోల్చుకుంటే ఏకంగా 9,050 రూపాయలు తగ్గింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,38,900కి చేరింది. నిన్నటి ధరతో పోల్చుకుంటే 8,300 రూపాయలు తగ్గింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ.1,51,680కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.1,39,050కి చేరుకుంది.మరోవైపు ఇటీవల భారీగా పెరిగిన వెండి కూడా వేగంగా పతనమవుతోంది. ఐదు రోజుల క్రితం రూ.4.25 లక్షలకు చేరిన కిలో వెండి కొద్ది రోజుల్లోనే తిరిగి రూ.3 లక్షలకు చేరుకుంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే కిలోకు రూ.50 వేల మేర తగ్గింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.3 లక్షలుగా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో కూడా కిలో వెండి ధర రూ.3 లక్షలుగా ఉంది.

## దాడులు చేయడమే రూల్ ఆఫ్ లా నా?

**అంబటి, జోగి ఇళ్లపై దాడికి సమాధానం చెప్పాలి.. టిడిపి ప్రభుత్వ తీరుపై మండిపడ్డ రోజా**

చిత్తూరు,ఫిబ్రవరి2: అధికారం చేతుల్లో ఉందని అరాచకాలకు తెలుగుదేశం పార్టీ పాల్పడుతోందని మాజమంత్రి ఆర్ కె రోజా మండిపడ్డారు. ఇదేనా ప్రజాస్వమా÷-యం గురించి మాట్లాడే తీరు అంటూ నిలదీసారు. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలను లక్ష్యంగా చేసుకుని వరుస దాడులకు పాల్పడుతోంది. డైవర్షన్ రాజకీయాల్లో భాగంగానే ఈ దాడులని వైఎస్సార్‌సీపీ నేత ఆగ్రహం వ్యక్తం చేసారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక.. వైఎస్సార్‌సీపీ నేతలపై, ఆఫీస్‌లపై జరిగిన దాడులను నగరి మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఆర్కే రోజా ప్రస్తావించారు. తాజాగా జరిగిన అంబటి రాంబాబు, జోగిరమేష్ ఇళ్లపై దాడులను ప్రముఖంగా ప్రస్తావిస్తూ.. గతంలో వలభనేని వంశీ, కొడాలి నాని, పేర్ని నాని, సీనియర్ నేత ముద్రగడ, అలాగే మరో సీనియర్ నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, చిత్తూరు రెడ్డప్ప నివాసాలపై జరిగిన దాడుల్ని ప్రస్తావించారు.. కామిరెడ్డి నాని, కేతిరెడ్డి పెద్దారెడ్డి, అబ్బయ్య చౌదరి, భూమన కరుణాకర్ రెడ్డి ఇంటిపై కూటమి పార్టీల శ్రేణులు దాడి చేశాయని గుర్తుచేశారు. దాడిశెట్టి రాజా, ఉప్పల హారికా-ఉప్పల రాము, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై దాడితో పాటు విడదల రజిని.. దేవినేని అవినాష్ పై దాడికి యత్నించారని రోజా అన్నారు. మార్గాని భరత్ ఆఫీస్‌పై, నంబూరి శంకర్రావు ఆఫీసుపై, హిందూపుర్ వైసీపీ ఆఫీస్‌లపై దాడి ఘటనలను ప్రముఖంగా ప్రస్తావించారు. వీటన్నింటితో పాటు తనపైనా ఆర్పీని(జబర్దస్త్ కిర్రాక్ ఆర్పీ) పెట్టి బూతుల తిట్టించారని అన్నారామె. డెక్కన్ క్రానికల్, సాక్షి ఆఫీసులపై టీడీపీ అండ్ కో పార్టీలు దాడులు చేశాయని.. చంద్రబాబు చెబుతున్న రూల్ ఆఫ్ లా అంటే ఇదేనా? అని రోజా ప్రశ్నించారు.

## జోగిరమేశ్, అంబటిలపై దాడి ఏ రకమైనా ప్రజాస్వామ్యం

**గుండాలకు అండగా పోలీసులు నిలబడం దారుణం**

**జోగి రమేశ్ ఇంటిని పరిశీలించిన సజ్జల**

విజయవాడ: మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై దాడి ఘటనలో టీడీపీ గూండాలకు పోలీసులకు రక్షణగా నిలిచారని వైఎస్సార్‌సీపీ సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదుగంటల పాటు పోలీసుల సమక్షంలో అరాచకం రాజ్యమేలిందని ధ్వజమెత్తారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీం పట్నంలోని మాజీ మంత్రి జోగి రమేష్ నివాసంపై టీడీపీ గూండాల దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడిపై పరామర్శించేందుకు జోగి రమేష్ ఇంటికి సజ్జలతో పాటు ఇతర వైఎస్సార్‌సీపీ నేతలు వెళ్లారు. దాడికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడారు. 'రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు. గుంటూరు పోలీసుల సమక్షంలో అంబటి రాంబాబు ఇంటిపై దాడులు చేశారు. గుంటూరులో టీడీపీ గూండాలు ఏం చేశారో రాష్ట్రప్రజలు చూశారు. టీడీపీ గూండాలకు పోలీసులు రక్షణగా ఉన్నారు. అంబటిని కలిసేందుకు వెళ్లిన వైఎస్సార్‌సీపీ నేతలపై దాడులకు యత్నించారు. అంబటి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు వెళ్లిన పార్టీ నేతల్ని అడ్డుకున్నారు. మాజీ హోంమంత్రి ఫోన్ చేసినా పోలీసులు స్పందించలేదు. బాధితుడినే పోలీసులు అరెస్టు చేశాను. మా నేతలను ఎస్పీ కార్యాలయంలో ఎదుట గంట సేపు ఎదురు చూయించారు. ప్లాన్ ప్రకారం అంబటి రాంబాబు,జోగి రమేష్ కుటుంబ సభ్యులపై దాడి జరిగింది. టీడీపీ గూండాలను పోలీసులు కంట్రోల్ చేస్తున్నట్లు యాక్ట్ చేశారు. జోగి రమేష్ కుటుంబానికి ఏదైనా జరిగితే ఎవరు బాధ్యులని సజ్జల ప్రశ్నించారు. బటి,జోగి రమేష్ ఇళ్లపై దాడులు చేసిన గూండాలపై కేసులు పెట్టలేదు. దాడి ఘటనపై పోలీసులు విచారణ చేపట్టలేదు. కూటమి నేతల అరాచకాల్ని ఎదుర్కొంటాం. కూటమి అరాచకాల్ని జాతీయ స్థాయికి తీసుకెళ్తాం. చంద్రబాబు వైఎస్సార్‌సీపీ శ్రేణులు,నేతల్ని బెదిరింపులు, దాడులు చేసి బెదిరించాలని అనుకోవద్దు. అలా అనుకుంటే భ్రమే అవుతుంది'అని వ్యాఖ్యానించారు.

# నాడు నిధుల లేమితో నిర్మాణ దశలో వదిలేసిన బ్రిడ్జీ

## నేడు సీపీఎం పోరాట ఫలితంగా బ్రిడ్జీ నిర్మాణం పూర్తి

**క్రైమ్ మిర్రర్, మాడుగుల పల్లి ప్రతినిధి:** నల్గొండ జిల్లా, మాడుగుల పల్లి మండలం పరిధిలోని ఆగమోత్కూర్ పాలేరు వాగుపై నిధులు లేవనే సాకుతో సదరు కాంట్రాక్టరు బ్రిడ్జీ నిర్మాణ దశలోనే వదిలిపెట్టి వెళ్లిపోయారు. కాగా ఈ బ్రిడ్జీ నిర్మాణం పూర్తయితే రాకపోకలకు ఢోకా ఉండదని ప్రజలు భావించారు. కాని ఆదిలోనే ఆగిపోవడంతో ప్రజలు ఆవేదన చెందారు. బ్రిడ్జీ నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు గాని చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని భావిస్తే అది అసంపూర్తిగానే మిగిలిపోయింది. ఇక ఇంతటితో ఆగిపోతుందని భావించారు. కాని సీపీఎం దానిని సాధించి నిరూపించింది.

**సీపీఎం పోరాటంతో బ్రిడ్జీ నిర్మాణం పూర్తి....**

సదరు కాంట్రాక్టరు అసంపూర్తిగా బ్రిడ్జీని నిర్మాణ దశలోనే వదిలి వెళ్లిపోవడంతో మండల వాసులు కొంచెం ఆవేదన చెందారు. కాని ఇదే విషయమై సీపీఎం పార్టీ మండల శాఖ ఆద్వర్యంలో మాజీ జడ్పీటీసీ సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర రెడ్డి దృష్టికీ తీసుకెళ్లారు. స్పందించిన ఆయన కొంత సీపీఎం సభ్యులతో బ్రిడ్జీ నిర్మాణాన్ని పరిశీలించి తెలుసుకున్నారు. ఇదే విషయాన్ని వివిధ పత్రికల్లో ప్రకనటనలు ఇచ్చి సమస్యలను ప్రభుత్వానికి తెలియజేశారు. అదే విధంగా పంచాయతీ రాజ్ అధికారులతో మాట్లాడి పనులు ప్రారంభించేలా ఒత్తిడి తీసుకొచ్చారు. సీపీఎం పార్టీ పోరాటాల ఫలితంగా ప్రభుత్వ స్పందించి బ్రిడ్జీని పూర్తి చేశారు. దీంతో మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.






## నియోజకవర్గం చేవెళ్ల మున్సిపాలిటీ 5వ వార్డులో టీ ఆర్ పి అభ్యర్థిగా బీ రాజు నామినేషన్

**క్రైమ్ మిర్రర్ చేవెళ్ల:** చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల మున్సిపాలిటీ 5వ వార్డు నుంచి తెలంగాణ రాజ్యాధికార పార్టీ సభ్యుడిగా బీ రాజు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న బీ-ఫారాన్ని అధికారికంగా అందజేశారు. ఈ కార్యక్రమం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్ (అడ్వకేట్) నేతృత్వంలో నిర్వహించబడింది. అలాగే చేవెళ్ల మండల అధ్యక్షులు కల్వకుర్తి అశోక్ (అడ్వకేట్) మరియు ప్రదీప్ పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మున్సిపాలిటీ ఎన్నికల్లో బీ. రాజును భారీ మెజారిటీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో కృషి చేస్తాయని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజాపక్ష విధానాలను ప్రతి గడపకు చేర్చేలా ఇంటింటా ప్రచారం నిర్వహిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు:జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్, అధికార ప్రతినిధి శంకరొళ్ల సురేష్ ముదిరాజ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బండారు విజయలక్ష్మి, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గుల్ల వాసుక



## తెలంగాణ క్రికెట్ క్రీడాకారులకు తీవ్ర అన్యాయం చేస్తున్న హెచ్ సి ఏ

**మందమర్రి టౌన్ ఫిబ్రవరి 02 క్రైమ్ మిర్రర్:** తెలంగాణ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కు గత పది సంవత్సరాలుగా బీసీసీఐ గుర్తింపుని ఇవ్వాలని బాంబే హైకోర్టు హెచ్సీఏ కు గుర్తింపు ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసిన కూడా కోర్టు ఉత్తర్వులను బేకాతర చేస్తూ బీసీసీఐ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతూ తెలంగాణ జిల్లాల క్రికెట్ క్రీడాకారులకు తీవ్ర అన్యాయం చేస్తున్న హెచ్ సి ఏ విధానాన్ని టిసిఏ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పైడిమల నర్సింగ్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ఇప్పటికే హెచ్సీఏ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి 170 కోట్ల స్కామ్ లో అరెస్టై జైలుకు వెళ్లారన్నారు. బాంబే హైకోర్టులో తెలంగాణ హైకోర్టులో ఐదు కేసులు పెండింగ్లో ఉన్నాయని కేసులు పెండింగ్ ఉండంగా టి 20 తెలంగాణ లీక్స్ నిర్వహిస్తామని హెచ్సీఏ ప్రకటించడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.హెచ్ సి ఏ పాలక మండలిలో ఉన్న సభ్యులు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సందర్భంలో అట్టి పాలకమండలని రద్దు చేయాలని బీసీసీఐ బోర్డును టిసిఏ రాష్ట్ర కార్యదర్శి దరం గురువారెడ్డి ఫిర్యాదు చేశారన్నారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అండర్ 16 సెలక్షన్ పేరుతోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టును ఎంపిక చేసినట్టు జనవరి 26 తారీఖున హెచ్సీఏ బాధ్యులు పోరాండ్ల ప్రదీప్. కోదాటి ప్రదీప్ లు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టును ప్రకటించడం జరిగింది. ఇట్టి జట్టు మిగతా జిల్లాల జట్టుతో పోటీపడి రాష్ట్ర జట్టుకు ఎంపిక కావాల్సింది. కానీ అప్పటికే అండర్ 16 హెచ్సీఏ రాష్ట్ర జట్టును మిగతా రాష్ట్ర జట్టుల లీక్స్ జరిగాయని సూచించారు.అంటే రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తామని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అండర్ 16 క్రికెట్ క్రీడాకారులను మోసం చేసిన హెచ్సీఏ బాధ్యుల పైన క్రిమినల్ చీటింగ్ కేసు పెట్టాలని మంచిర్యాల స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఫిర్యాదు చేశామని తెలియజేశారు.

## చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు

**చౌటుప్పల్.ఫిబ్రవరి 02, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 20 వార్డులలో పోటీలో నిలుచున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోమవారం అధికారికంగా విడుదల చేశారు. మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల వివరాలు:

1వ వార్డు కోసనం రాకేష్ రెడ్డి, 2వ వార్డు సుర్వి మంజుల నర్సింహ గౌడ్, 3వ వార్డు పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, 4వ వార్డు ఇప్ప వెంకటేష్, 5వ వార్డు కొండూరి ధర్మేందర్, 6వ వార్డు రావుల వసంత స్వామి, 7వ వార్డు కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, 8వ వార్డు బద్రి గాలయ్య, 9వ వార్డు మొగుదాల పావని,10వ వార్డు దేప రమ్య రాజు, 11వ వార్డు గోశిక వినయ్ కుమార్, 12వ వార్డు పాక చిరంజీవి, 13వ వార్డు బత్తుల వాణి విప్లవ్, 14వ వార్డు ఊడుగు జ్యోతి రమేష్, 15వ వార్డు అంతటి విజయలక్ష్మి బాలరాజు, 16వ వార్డు వెన్ రెడ్డి సంధ్య రాజు, 17వ వార్డు పస్తం మల్లమ్మ గంగరాములు, 18వ వార్డు గుగులోతు అరుణ శంకర్ నాయక్, 19వ వార్డు పిల్లలమర్రి మధుసూదన్, 20వ వార్డు మహమ్మద్ హాన్ను అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ నుండి మున్సిపల్ కౌన్సిలర్స్ పోటీలో నిలిచినట్లు ప్రకటించారు.

## నేరాలకు స్వస్తి పలకండి... గౌరవంగా జీవించండి: రౌడీషీటర్లకు ఏసిపి కౌన్సిలింగ్



**మందమర్రి, ఫిబ్రవరి 2 (క్రైమ్ మిర్రర్) :** మందమర్రి సర్కిల్ పరిధిలోని పాత నేరస్తులు, రౌడీ షీటర్లు నేరపూరిత ఆలోచనలకు పూర్తిగా స్వస్తి పలికి, సమాజానికి ఆదర్శంగా నిలిచేలా జీవించాలని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పిలుపునిచ్చారు. సోమవారం మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయ ఆవరణలో మందమర్రి, రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లకు నిర్వహించిన కౌన్సిలింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. క్షణికావేశంలో విచక్షణ కోల్పోయి నేరాలకు పాల్పడడం వల్ల కేసులు, జైలు జీవితం మాత్రమే కాకుండా కుటుంబ భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి శాంతియుతంగా జీవించే హక్కును కల్పించినట్టే, సమాజం పట్ల బాధ్యతగా మెలగాల్సిన కర్తవ్యం కూడా ఉందని గుర్తు చేశారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఏసీపీ స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే జైలుకు పంపుతామని హెచ్చరించారు.మార్పు చూపించక పోతే కఠిన చర్యలునేరపూరిత ఆలోచనలు పక్కనబెట్టి కష్టపడి పనిచేస్తూ కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు.మందమర్రి సీఐ రమేష్ మాట్లాడుతూ.. మండల పరిధిలోని పాత నేరస్తు లు తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకుని సాధా రణ పౌరుల్లా జీవించాలని కోరారు. ఈ కార్య క్రమంలో మందమర్రి ఎస్సై నరేష్, రామకృ ష్ణాపూర్ ఎస్సై శ్రీధర్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## చీని తోటల్లో సిట్రస్ బ్రౌన్ స్కేల్ దాడి

**తాడిమర్రి మండలంలో చీని తోటల పరిశీలన**

**సిట్రస్ బ్రౌన్ స్కేల్ ఇన్సెక్ట్‌పై రైతులకు అవగాహన కల్పించిన డా. ఆర్ఎస్ఎస్ శివశంకర్**







**తాడిమర్రి, ఫిబ్రవరి 02(క్రైమ్ మిర్రర్):** తాడిమర్రి మండల పరిధిలో చీని తోటలను సోమవారం స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ ఎస్ ఎస్ శివ శంకర్ రామి శెట్టి గ్రామ గ్రామం తిరుగుతూ చిని తోటలను పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ఎస్ఎస్ మాట్లాడుతూ.. తాడిమర్రి ప్రాంత తోటలో బత్తాయి మొక్క ప్రధానకాండానికి సిట్రస్ బ్రౌన్ స్కేల్ ఇన్సక్ట్ గుర్తించారు.ఇది మొక్క ప్రధాన కాండం, కొమ్మల పైకి పాకి రసం మొత్తం పీల్చివేసి తక్కువ కాల వ్యవధిలోనే చెట్టును నిర్జీవంగా మార్చి చనిపోయేటట్లు చేస్తుందని దానిని గుర్తించిన వెంటనే భూప్రొఫెజైన్ 20% ం అసట?ఫేట్ 50% వప్ డోస్ :1గ్రాం /లీటర్, టోల్ఫినపీరోడ్ 15% ఈసీ డోస్ :1ఎంల్ /లీటర్ మరియు సూర్య పుత్ర -2ఎంల్ /లీటర్ నీటిలో కలుపు కొని మొక్క ప్రధానకాండము కొమ్మలకు బాగా తడిచే విధంగా పిచికారి చేయాలని సూచించారు. ఈ వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తగా క్లో?రోఫ?రిపాస్ 50ఈసీ -2ఎంల్/లీటర్ మరియు వేప నూనె -2ఎంల్/లీటర్ మరియు కాపర్ ఆక్సిక్లోరైడ్ -2గ్రాం/లీటర్ వీటి తో పాటు సూర్య పుత్ర -2ఎశ్రీ కలిపి మొక్క ప్రధానకాండానికి పెయింట్ బ్రష్ సహాయంతో పట్టించాలి.అలాగే మొక్కలలో శక్తి తగ్గిపోకుండా డ్రిప్ ద్వారా సూక్ష్మ పోషకాలు అయిన జింక్, ఐరన్, బోరాన్, కాపర్ వంటి మూలకాల తో పాటు ప్లాంట్ గ్రోత్ డ్రిప్ ద్వారా మంకజబ్ 64% మీటలక్సిల్ 8% ఇవ్వడం వల్ల వేరుకుళ్ళు వంటి సమస్యలు కూడా రాకుండా ఉంటాయి అన్ని అయన సూచించారు..

## యువత మేలుకో -మత్తుకు బానిస కావద్దు

**సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**




**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 02(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సర్వేజనా సుఖినోభవంతు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మద్యపానశీ, ధూమపానం నిషేధం, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కాపాడుకోవడానికి ఆధ్యాత్మిక యోగ ధ్యానం అలవర్చుకోవాలని ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని యువత మత్తుకు బానిస కాకుండా ఉండాలని అవగాహన కల్పించడం కోసం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి. సర్వేజన సుఖినోభవంతు ఫౌండేషన్ చైర్మన్ సోమ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ యువత మేలుకో మత్తుకు బానిస కావద్దు మద్యం మత్తులో నీ బతుకును ఆగం చేసుకోవద్దు - నీ కుటుంబ సుఖశాంతులను దూరం చేసుకోవద్దు. మత్తు కాదు... నీ ఆరోగ్యమే ముఖ్యం. యోగ--ధ్యానంతో జీవితాన్ని మెరుగుపరుచుకోవలని అన్నారు. ప్రాచీన శివాలయం నుండి ర్యాలీగా నారాయణపూర్ పురవీధుల గుండా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దేశిడి నరేందర్ రెడ్డి,ప్రభావతి కొండ్రెడ్డి నరసింహ, వార్డు మెంబర్లు బల్గూరి శివ, మారగోని శంకర్ గౌడ్, చిలువేరు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి12న దేశవ్యాప్తంగా సమ్మె

**సమ్మె నోటీసు ఎంపిడిఓ రాములు నాయక్ కి అందచేసిన గ్రామ పంచాయతీ సిబ్బంది**

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, ఫిబ్రవరి 02:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 కార్మిక చట్టాలకు వ్యతిరేకంగాను మరియు రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి12న దేశవ్యాప్తంగా ఒక్క రోజు సమ్మెకుగాను గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు సమ్మెకు సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె రాములు నాయక్ కు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వి లోకేశ్వర్ రెడ్డి, గ్రామ పంచాయతీ రాష్ట్ర కార్యదర్శి కూరెళ్ల కిష్టయ్య, మండల అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, రాష్ట్ర నాయకులు నోముల స్వామి, మండల కార్యదర్శి లక్ష్మయ్య,మండల నాయకులు రమేష్,నరసింహ, నాగరాజు, లక్ష్మయ్య, కవిత,తదితర గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# పదేళ్లు పత్తాలేరు.. ఇప్పుడొచ్చి దండాలు పెడుతున్నారా?"

## పేదోళ్లకు రేషన్ కార్డు ఇవ్వనోళ్ళు.. ఓట్లడిగేందుకు ఏ ముఖం పెట్టుకొస్తున్నారు?

## మిమ్మల్ని ముంచింది 'కారు' సర్కారు.. గట్టెక్కించేది 'హస్తం' ప్రభుత్వమే!

## ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార హోరులో గులాబీ నేతలపై మంత్రి పొంగులేటి నిప్పులు!



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** ఏదులాపురం మున్సిపాలిటీ "పదేళ్ల పాటు ప్రజలను గాలికొదిలేసి.. ఇవాళ ఎన్నికలు రాగానే దండాలు పెట్టుకుంటూ వస్తున్న నాయకులను నమ్ముదామా? పేదోడికి ఓ రేషన్ కార్డు ఇవ్వడానికి మనసు రాని వాళ్లకు మళ్లీ ఓట్లు వేయాలా?" అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గులాబీ నేతలపై విరుచుకుపడ్డారు. సోమవారం ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 2, 22, 23, 24, 26, 27వ వార్డుల్లో నిర్వహించిన రోడ్ షోల్లో ఆయన ప్రసంగం ఆద్యంతం వాడివేడిగా సాగింది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ సంక్షేమం అర్హుల దరిచేరకుండా వారిని నమ్మించి మోసం చేసిన ఘనత ముమ్మాటికీ వారిదేనని ఎద్దేవా చేశారు. ఇప్పుడు తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

**గాలి మోటార్ల నాయకులకు.. గల్లీ కష్టాలేం తెలుసు?**

గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తనదైన శైలిలో సెటైర్లు వేశారు. "నాడు ఫామ్ హౌస్‌లకే పరిమితమై, గాలి మోటార్లలో తిరిగిన నాయకులకు.. ఈ గల్లీల్లో డ్రైనేజీలు పొంగుతుంటే, ఇళ్లు మునుగుతుంటే ఏనాడైనా కనిపించాయా?" అని నిలదీశారు. రాజీవ్ గృహకల్ప వాసులు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని వారు, ఇవాళ ఎన్నికల కోసం కొత్త నాటకాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు ఇచ్చి ఆకలి తీర్చామని, అది కాంగ్రెస్ మార్కు పాలన అని చెప్పారు.

**ముంపు కష్టాలకు 'రిటైనింగ్' చెక్!**

మాట ఇస్తే మడమ తిప్పే అలవాటు తనకు లేదన్నారు... జూన్ కల్లా కరకట్ట పూర్తి చేసి మీ ముంపు కష్టాలు తీర్చి తీరుతా" అని మంత్రి మరోమారు హామీ ఇచ్చారు. రూ. 690 కోట్లతో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ ఏదులాపురానికి రక్షణ కవచంలా మారుతుందని, రాజీవ్ గృహకల్ప ఇళ్లకు కొత్త హంగులు అద్దడంతో పాటు ప్రతి ఇంటికీ నల్లా నీరు ఇచ్చే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో కలిపి సుమారు రూ.308 కోట్లతో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని, ఏదులాపురాన్ని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అభివృద్ధి కావాలంటే హస్తం గుర్తుకే ఓటేయాలని, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పొంగులేటి పిలుపునిచ్చారు.



## నా పుట్టినరోజు అందుకే నేను ఒక మొక్క నాటాను

**నార్కట్ పల్లి క్రైమ్ మిర్రర్:** సమాజంలో పెరుగుతున్న కాలుష్యానికి దీటుగా మొక్కలుపెంచితేనే మనందరికీ సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది. అందుకే నేను నా పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి నేను సంతృప్తి చెందడంతో పాటు అందరికీ సంపూర్ణ ఆరోగ్యం అందించాలని సంకల్పంతో మొక్కలు నాడుతూన్నను మీరు కూడా నాటాలని ఆకాంక్షిస్తూన్న నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం చిన్ననారాయనపురం లోని సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాల ఉ జూనియర్ కళాశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థి ని కొమ్ము రేణుశ్రీ ఈ చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించి పాఠశాల ప్రిన్సిపాల్ శమంతకమణి తో పాటు పి ఈ టి జ్యోతి, తల్లి తండ్రులు కొమ్ము యాదగిరి - రమణ లు కలసి ఒక పులా మొక్కను పాఠశాల ఆవరణలో నాటారు.అందరూ ఇదే స్ఫూర్తితో ప్రతి పుట్టినరోజు ఒక మొక్కను నాటితే మన సమాజం అందంగా ఆరోగ్యంగా ఉంటుంది అందరి మన్ననలు పొందుతుంది

## ఏపీ సీఎం పై అనుచిత వ్యాఖ్యలు...అంబటి దిష్టిబొమ్మ దగ్ధం




**చౌటుప్పల్.ఫిబ్రవరి 02. క్రైమ్ మిర్రర్ :** ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబుపై వైసిపి పార్టీకి చెందిన మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ లు అసభ్యంగా, అగౌరవంగా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా చౌటుప్పల్ జాతీయ రహదారిపై తెలుగుదేశం మండల పార్టీ,మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో సోమవారం చౌటుప్పల్ జాతీయ రహదారిపై వారి దిష్టిబొమ్మలను దహనం చేశారు.వెంటనే ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుకి బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మునుగోడు నియోజకవర్గ మాజీ కోఆర్డినేటర్,టీడీపీ మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్ , మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సిలువేరు రాజు, మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, మారవుని అశోక్ గౌడ్,ప్రచార కార్యదర్శి గోగినేని కృష్ణ తేజ,తెలుగుదేశం పార్టీ నాయకులు బొంగు బాద్షా, ఉపేంద్ర చారి,చెరుకు అశోక్, అంతటి కిష్టయ్య, గుర్రం యాదగిరి,ఆంజనేయులు,గోశిక పాండు, గొల్లపూడి దినేష్, కొమ్మరల సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## 4వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పుట్ట బంతి శిరీష ఎల్లయ్య. మీ తోబుట్టుగా ఆశీర్వదించండి.



**కోదాడ ఫిబ్రవరి 02( క్రైమ్ మిర్రర్):** కోదాడ మున్సిపల్ 4వ వార్డు తమ్మర లో బిఆర్ఎస్ పార్టీ 4వ వార్డ్ అభ్యర్థి పుట్టబంతి శిరీష ఎల్లయ్య గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తూ, వార్డులో ఉన్న ప్రతి ఒక్క ఓటర్ మహాసేయులను ఆప్యాయతంగా పలకరిస్తూ, నేను మీ సహోదరిగా మీ ముందుకు వస్తున్నాను. నన్ను మీ తోబుట్టుగా ఆశీర్వదించి మన వార్డు అభివృద్ధికి తోడ్పడి, ప్రతి ఒక్కరూ నాకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి నన్ను మున్సిపాలిటీకి పంపించగలరని కోరుతూ, ప్రతి ఒక్క ఓటర్ ని అభ్యర్థించడం జరిగినది. ఈ సందర్భంగా 4వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న పుట్టబంతి శిరీష ఎల్లయ్య మాట్లాడుతూ, 4వ వార్డ్ లో గల ప్రతి సమస్యను, మున్సిపల్ నుండి వచ్చే నిధులతో పరిష్కరిస్తానని, ఈ విధంగా మీకు సేవ చేసే బాధ్యతను నాకు ఇవ్వగలరని మన వార్డులో ఉన్న అందరి ఓటర్ సోదరి, సహోదరులకు నా యొక్క రెండు చేతులు జోడించి ప్రార్థిస్తున్నానని అన్నారు.

# కోదాడ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరాలి

## రికార్డు మెజారిటీ తో 31వ వార్డు కౌన్సిలర్ కుసుమ బాబు ను గెలిపించాలీ: ఎమ్మెల్యే పద్మావతి



**కోదాడ ఫిబ్రవరి 02 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరాలనీ కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. సోమ వారం కోదాడ మున్సిపల్ పరిధిలోని 31వ వార్డు లో మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్నేని వెంకట్ రత్నం బాబు, స్థానిక వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కుసుమ వెంకట్ రత్నం బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయం ప్రారంభించి మాట్లాడారు. జరగబోయే 35 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులే విజయ ఢంకా మోగించాలన్నారు. కార్యకర్తలు పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు.స్థానిక 31వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు ను రికార్డు మెజార్టీ తో గెలిపించాలన్నారు.పార్టీ అభ్యర్థుల గెలుపు కు కృషి చేసే వారందరికీ తప్పక గుర్తిస్తాం అన్నారు. మంత్రి ఉత్తమ్ గాని, తాను కానీ పార్టీ గెలుపు కోసం కృషి చేసే ప్రతి నాయకుడిని, కార్యకర్త ను అన్యాయం చేయం అన్నారు. పరస్పర సహకారం. సమన్వయం తో పని చేయాలనీ సూచించారు. మంత్రి ఉత్తమ్ సహకారం తో కోదాడ ను అభివృద్ధి లో అగ్ర స్థానంలో నిలుపుతా అన్నారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయల నిధులు తెచ్చా అన్నారు.కోదాడ మున్సిపాలిటీ 35 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మంత్రి ఉత్తమ్ కు కానుకగా ఇవ్వాలన్నారు. ప్రత్యర్థులు ప్రలోభాలకు గానీ మోస పూరిత, అసత్య ప్రచారాలు తిప్పి కొట్టాలన్నారు. 31వ వార్డు లో పరిపాలన అనుభవం, కష్ట పడే మనస్తత్వం ఉన్న ఎర్నేని వెంకట్ రత్నం బాబు సతీమణి కుసుమ బాబు ను గెలిపించాలన్నారు. బరిలో ఉన్న అభ్యర్థులు వార్డు లోని నాయకుల ను కార్యకర్తల్ని సమన్వయం చేసుకొని ప్రతి ఓటర్ కలిసి ఓటు అభ్యర్థించాలన్నారు.ప్రతి ఓటు విలువైనదే అన్నారు. ఎన్నికల పోటీలో నిర్లక్ష్యం వహించ వద్దన్నారు. ఎన్నికల ప్రచారం లో ప్రతిఒక్కరు దూసుక వెళ్లాలన్నారు. మాజీ సర్పంచ్ యెర్నేని వెంకట్ రత్నం బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ అభ్యర్థి కుసుమ బాబు, పట్టణ నాయకులు, స్థానిక వార్డు నాయకులు, కార్య కర్తలు ప్రముకులు ఉన్నారు.

# ధాత్రి కాలనీలోని సమస్యల పరిష్కారానికి డిప్యూటీ కమిషనర్‌కు వినతి

**గండిపేట(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు ధాత్రి సోగ్నారె లేఅవుట్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కాలనీ వాసులు సోమవారం సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ సురేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వీధి దీపాలకు సంబంధించి తప్పుపట్టిన పాత ఇనుప విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, పార్కుల నిమిత్తం నిధుల కేటాయించి అభివృద్ధి చెయ్యాలని, కాలనీలో గల ప్రధాన రహదారిని అనుసంధానిస్తూ 12 మట్టి రోడ్లు ఉన్నాయని, వాటికి సిమెంటు రోడ్లు వేయించాలని కోరారు. కాలనీలో వీధి కుక్కల బెడద చాలా ఎక్కువగా ఉందని, వీధుల్లోకి రావాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. రాత్రివేళల్లో ప్రజలకు నిద్రలేకుండా చేస్తున్నాయన్నారు. సత్వరమే ఈ సమస్యలను పరిష్కరించాలని కోరామన్నారు. దీనికి ఉపకమిషనర్ సానుకూలంగా స్పందించారని సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శివరామిరెడ్డి, ఉపాధ్యక్షులు వి.భాస్కరరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రమశక్తి అవార్డు గ్రహీత కొండ ఆనందరెడ్డి, సంయుక్త కార్యదర్శి కె.జగన్నాథ స్వామి, కోశాధికారి కొంపెల్ల కామేశ్వరరావు, కర్నాటి చంద్రశేఖర్‌రెడ్డి, కొత్త రాజవర్ధన్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, హరి ఓం, భార్గవ తదితరులు పాల్గొన్నారు.




క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.
క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.
తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.
న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.
స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.
సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.
సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.
ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.
9393929595

## సర్వే భవంతు సుఖినోభవంతు ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# డ్రగ్స్, మద్యపానాన్ని నిషేధించాలని ర్యాలీ




**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 02(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సర్వే భవంతు సుఖినోభవంతు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మద్యపానాన్ని నిషేధించాలని యువత డ్రగ్స్ కు అలవాటు పడకుండా సన్మార్గంలో యోగా ధ్యానం ఆధ్యాత్మిక వైపు వెళ్లాలని కోరుతూ స్థానిక మండల కేంద్రంలో ర్యాలీని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాజీ సర్పంచ్ దేశ నరేందర్ రెడ్డి కొండేటి నరసింహా ప్రభావతి పతంజలి యోగ సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాలకూర పాశీడు గ్రామ వార్డు సభ్యులు వనజ శివ, చిలీవేరు రమాదేవి శంకర్ యోగా శిక్షకులు చిలువేరు సైదులు సాత్విక్ పాపయ్య లతో కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగినది. స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాట్లాడుతూ యువత మేలుకో మత్తుకు బానిస కావద్దు మద్యం మత్తులో నీ బతుకును ఆగం చేసుకోవద్దు నీ కుటుంబ సుఖశాంతులను దూరం చేసుకోవద్దు మత్తు కాదు... నీ ఆరోగ్యమే ముఖ్యం. యోగ--ధ్యానంతో జీవితాన్ని మెరుగుపరుచుకో. రోజూ మద్యం సేవించడం వలన శరీర ఆరోగ్యం క్షీణిస్తుంది, కుటుంబాల ఆర్థిక స్థితి చిన్నాభిన్నం అవుతుంది. మద్యం మత్తులో వ్యక్తి రోజువారీ పనులు చేయలేకపోతాడు. గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యత కారణంగా పగలు--రాత్రి తేడా లేకుండా మద్యం సేవించడం వల్ల పనిదినాలు కోల్పోతున్నారు. దానికి తోడు ప్రభుత్వం కూడా ఎక్కువగా మద్యం షాపులు ఏర్పాటు చేయడం వలన వేళాపాలా లేకుండా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. పగటి పూటే మద్యం సేవించే వారు పెరిగి పనులు చేయలేకపోతున్నారు. దేశంలో ఉత్పత్తి చేయగలిగే వస్తువులు తగ్గుతున్నాయి. చివరికి దేశ ఆర్థిక పరిస్థితి కూడా దారుణంగా దెబ్బతింటుంది. ఈ నేపథ్యంలో యువత ఉపాధి కోసం విదేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేశం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాలు ఒకనాడు మద్యనిషేధాన్ని కఠినంగా అమలు చేసి, ఒక తరాన్ని పూర్తిగా మద్యానికి దూరంగా ఉంచాయి. అందుకే అక్కడ పని సంస్కృతి బలపడింది. అక్కడ ప్రజలు వారంలో కష్టపడి పనిచేసి, వారాంతంలో మాత్రమే మద్యం సేవించే పరిమితి విధానం పాటిస్తారు. భారత రాజ్యాంగం మద్యం గురించి ఏం చెబుతుంది ? ఆర్టికల్ 47 ఆదేశిక సూత్రాల ప్రకారం ప్రజల ఆరోగ్యం కోసం మద్యం వినియోగాన్ని తగ్గించే బాధ్యత రాష్ట్రాలదే . గుజరాత్, బీహార్, మిజోరాం నాగాలాండ్ వంటి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతమైన లక్షద్వీప్ పూర్తిగా మద్యనిషేధాన్ని అమలు చేసి పొందిన సామాజిక ప్రయోజనాలను ఆదర్శంగా తీసుకున్నట్లుగా కనిపిస్తున్నాయి. మణిపూర్‌లోని కొన్ని జిల్లాల్లో మద్యంపై పాక్షిక నిషేధం ఉంది అన్నారు.పతంజలి యోగ సమితి అధ్యక్షులు పాండు మాట్లాడుతూ మద్యం అమ్మకాలతో ప్రభుత్వానికి సంపద వస్తుంది, దానితో రాష్ట్ర అవసరాలు తీరుతాయన్న ఆలోచన సబబు కాదు . మద్యం ద్వారా కొంత ఆదాయం వచ్చినా, ప్రజల ఆరోగ్యం, కుటుంబ శాంతి, పని సామర్థ్యంపై పడే దుష్ప్రభావం ఆ ఆదాయానికి ఎన్నో రెట్లు ఎక్కువ. మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి తన నియోజకవర్గంలో మద్యం దుకాణాలు మధ్యాహ్నం 1 గంట నుండి రాత్రి 9 గంటల వరకు మాత్రమే, పర్మిట్ దుకాణాలు సాయంత్రం 6 గంటల నుండి మాత్రమే తెరుచుకోవాలి అని నిర్ణయం తీసుకోవడం ప్రజల ఆరోగ్యానికి, గ్రామీణ పనిసంస్కృతికి ఎంతో మేలు చేస్తుంది అని మద్యం అమ్మకాలు నెమ్మదిగా తగ్గుతూ వస్తే యువత మద్యానికి దూరంగా ఉండే అవకాశాలు ఉన్నాయి అని మాదకద్రవ్యాలు బారిన పడకుండా ఉంటారు . మన రాష్ట్రంలో కూడా మద్యం అమ్మకాలను దశలవారీగా అమ్మకాలను తగ్గించే ప్రయత్నం చేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఈ చర్యలు గ్రామీణ పనిసంస్కృతిని బలోపేతం చేస్తాయి.

దేశం ,రాష్ట్రం మన ప్రాంత అభివృద్ధి చెందాలంటే ప్రజల ఆరోగ్యం, ఉత్పాదకత కీలకం. మద్యం వినియోగాన్ని తగ్గించడం అనే రాజ్యాంగబద్ధమైన బాధ్యతను ఈ నిర్ణయం నెరవేర్చుతోంది. ఈ సరైన దిశలో తీసుకున్న చర్యలు రాష్ట్రవ్యాప్తంగా కూడా ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, మాజీ సర్పంచ్ దేశం నరేందర్ రెడ్డి ప్రభావతి కొండేటి నరసింహా పతంజలి యోగ సమితి జిల్లా అధ్యక్షులు పాలకూర్ల పాండు గౌడ్ ఈసీ విద్యాసాగర్ పాఠశాల కరస్పాండెంట్ కట్ల భాస్కర చారి, ఆయుష్ యోగ శిక్షకులు సైదులు, ప. సాత్విక్, వార్డ్ మెంబర్లు శివ వనజ రమ్య శంకర్ , గడ్డం యాదయ్యజాన్సి, పీ. పాపయ్య, మాజీ సర్పంచ్లు చెన్నగోని విజయ లక్ష్మి కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రెండో వార్డ్ అభివృద్ధికై కృషి బోడ చంద్రమోహన్ మీ సహోదరుడిగా ఆశీర్వదించండి.

**కోదాడ, ఫిబ్రవరి 02 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ మున్సిపల్ రెండవ వార్డు లక్ష్మీపురం, తమ్మర లో బిఆర్ఎస్ పార్టీ రెండవ వార్డ్ అభ్యర్థి బోడ చంద్రమోహన్ గడప గడపకు ప్రచారాన్ని ముమ్మరం చేస్తూ, వార్డులో ఉన్న ప్రతి ఒక్క ఓటర్ ని ఆప్యాయతంగా పలకరిస్తూ, నేను మీ సహోదరుడిగా ముందుకు వస్తున్నాను. నన్ను ఆశీర్వదించి మన వార్డు అభివృద్ధికి తోడ్పడి. ప్రతి ఒక్కరూ నాకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి మున్సిపాలిటీకి పంపించగలరని కోరుతూ, ప్రతి ఒక్క ఓటర్ ని అభ్యర్థించడం జరిగినది. ఈ సందర్భంగా రెండో వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోడ చంద్రమోహన్ మాట్లాడుతూ, మన రెండో వార్డ్ లో గల ప్రతి సమస్యను, మున్సిపల్ నుండి వచ్చే నిధులతో పరిష్కరిస్తానని, మన వార్డులో ఉన్న అందరి ఓటర్ మహాశయులకు నా యొక్క రెండు చేతులు జోడించి ప్రార్థిస్తున్నానని అన్నారు.

## జమ్నాస్టిక్‌లో జాతీయ, రాష్ట్రస్థాయిలో సత్తాచాటుతున్న మణికొండ యువ క్రీడాకారాణి గోగిశెట్టి శ్రీనిశ్చల



**గండిపేట(క్రైం మిర్రర్):** జమ్నాస్టిక్‌లో జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభకనబరుస్తు మణికొండ యువ క్రీడాకారిణి గోగిశెట్టి శ్రీనిశ్చల పతకాలు సాధిస్తుంది. పిన్న వయస్సులోనే రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందుతూ మణికొండని క్రీడా పటంలో చేరుస్తుంది. జిమ్నాస్టిక్‌లో జాతీయ, రాష్ట్రస్థాయిలో దాదాపు 30కిపైగా పతకాలు సాధించింది. ఈ యువ కిషోరం హైదరాబాద్‌లో ఫిబ్రవరి 1వ తేఈదన ఆల్లెన్ వరల్డ్ జూనియర్ 10కే రన్‌లో పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచింది. అలకాపురి వద్ద ధృవ స్పోర్ట్స్, ఎడ్యుకేషన్ సంస్థలో నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీల్లో సైతం ద్వితీయ స్థానంలో నిలిచి అవార్డు సాధించింది. గోగిశెట్టి శ్రీనిశ్చల ప్రస్తుతం ఓబుల్‌రెడ్డి పబ్లిక్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతుంది. ఈ సందర్భంగా మణికొండ పురప్రముఖులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గోగిశెట్టి శ్రీనిశ్చలను అభినందించారు.

## ఎస్ఎస్సీ1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సంఘము నూతన కమిటీ ఎన్నిక

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, జనవరి 02:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సోమవారం రోజున పదవతరగతి1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో మిత్రులు సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్ గా దేవిరెడ్డి రాంరెడ్డి, జనరల్ సెక్రటరీగా లోడి రవికుమార్, కోశాధికారిగా బండారి గోవర్ధన్, వైస్ ప్రెసిడెంట్లుగా బోట్ల జ్యోతి, పెద్దగని రమేష్,మిర్యాల గణేష్ జాయింట్ సెక్రటరీలుగా లోడి శ్రీలత,పంజాల పరుశురాం, శ్రీనివాస్,ఆర్గనైజింగ్ సెక్రటరీగా మామిడి బాగా రెడ్డి,శారద, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ గా రాజు, సరిత,సుకన్య,శంకర చారి ఎన్నికైనారు.గౌరవ అధ్యక్షులుగా పి. జలంధర్ రెడ్డి ,జంగా నరేందర్ యాదవ్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో తోటి మిత్రులందరు పాల్గొనడం జరిగింది.అలాగే ఆర్థికంగా వెనుకబడిన తోటి మిత్రులకు 60,000/- ఆర్థికంగా సహాయం చేయడం జరిగింది.





## డివిజన్ 123లోని కాలనీల్లో సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకుల వినతి

### రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమిషనర్‌ను కలిసిన నాయకులు

**గండిపేట(క్రైం మిర్రర్):** కాలనీల్లో నెలకొన్న సమస్యలపై అధికారులు దృష్టిసారించి సత్వరమే పరిష్కరించాలని కోరుతూ సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్‌రెడ్డికి కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, ఏబ్లాక్ అధ్యక్షులు దప్పు నవీన్, సురేష్‌గౌడ్‌లు డిప్యూటీ కమిషనర్‌తో సమావేశమైయ్యారు. స్పీడ్ బ్రేకర్ల, స్ట్రీట్ లైట్లు, చిన్న చిన్న మరమ్మత్తు రోడ్లు, డ్రైనేజీ సమస్యపై ఆయనకు వివరించారు. ఎలక్ట్రిసిటీ ప్రాబ్లమ్స్, దేవాలయ సమీపంలో చెత్త క్లీనింగ్ చేయడం లేదని దీని వల్ల పిచ్చి మొక్కలు పెరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గవర్నమెంట్ స్కూల్ పరిసరాలు చుట్టూ పిచ్చి మొక్కలు చాలా పెరిగినందుకు అక్కడ ఉన్న పిచ్చి మొక్కల్లో పాములు తిరుగుతున్నాయన్నారు. విద్యార్థులకు ఇబ్బందికరంగా మారుతున్నాయన్నారు. పరిసరాలను శుభ్రం చేసి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. మంగళవారం కాలనీల్లో పర్యటిస్తానని ఉపకమిషనర్ హామీ ఇచ్చారన్నారు. వచ్చే వేసవి కాలంలో పలు డివిజన్‌లలో ఉన్న ప్రజలకు వాటర్ సమస్య రాకుండా ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏ సమస్య లేకుండా ఐడెంటిపై చేయడం జరుగుతుందన్నారు.

## పనినిమిత్తం బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యం



**గండిపేట(క్రైం మిర్రర్):** పని నిమిత్తం బయటకు వెళ్లిన ఓ వ్యక్తి కనిపించకుండాపోయిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాథోడ్ ముఖేష్(19) డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. జనవరి 31వ తేదీన రాత్రి 9 గంటల ప్రాంతంలో తోలిచౌకీలోని కస్టమ్ వద్ద నుంచి డబ్బులు తీసుకురావడానికి తన ద్విచక్ర వాహనం టిజి07ఎల్7453పై వెళ్లాడు. అనంతరం 11 గంటలకు తండ్రికి ఫోన్ చేసి డబ్బులు తీసుకున్నానని ఇంటికి వస్తున్నానని చెప్పాడు. అర్ధరాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు అతడి కోసం వెతకడం ప్రారంభించారు. ముఖేష్ ద్విచక్ర వాహనం హైదర్‌గూడ పిల్లర్ నెంబర్ 159 వద్ద పార్కు చేసి ఉంది. చుట్టు పక్కల ప్రాంతాలు, బంధువులు, స్నేహితుల వద్ద వాకాబు చేసిన ఎలాంటి ఆచూకీ తెలియలేదు. దీంతో రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై ప్రజలకు విశ్వాసం లేదు: శ్రీరాములు అందెల



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలం రోజు రోజుకీ పెరుగుతోందని, కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ పార్టీలపై ప్రజలు పూర్తిగా నమ్మకం కోల్పోయారని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్పేట్ సర్కిల్, ప్రశాంత్ హిల్స్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ మాజీ కార్పొరేటర్ మొక్క నరేందర్ కుమార్ తో బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ బీజేపీ కార్యాలయంలో బీజేపీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా శ్రీరాములు వారికి పార్టీ కండువా కప్పి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, అలాగే మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధిలో స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి ఘోరంగా విఫలమయ్యారని తీవ్రస్థాయిలో విమర్శించారు. నియోజకవర్గంలో ఏ కాలనీకి వెళ్లినా డ్రైనేజీ సమస్యలు, రోడ్ల దుస్థితి స్పష్టంగా కనిపిస్తోందని, కనీస మౌలిక వసతులు కూడా లేని పరిస్థితి నెలకొందని, నియోజకవర్గ ప్రజలు నరకం అనుభవిస్తున్నారని మండిపడ్డారు. మహేశ్వరం నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలన్నింటిని గాలికి వదిలేసి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి రాజేంద్రనగర్ మరియు చేవెళ్ల నియోజకవర్గాల్లో రాజకీయాలు చేయడంలో బిజీగా ఉన్నారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. తమ నియోజకవర్గ ప్రజల బాధలు పట్టించుకోకుండా ఇతర ప్రాంతాల్లో రాజకీయ ప్రయోజనాల కోసం తిరగడం దురదృష్టకరమని, ప్రజా సమస్యలను గాలికొదిలి స్వప్రయోజన రాజకీయాలు చేస్తున్న పార్టీలకు ప్రజలు సరైన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా అభివృద్ధి జరుగుతుండగా, అదే స్ఫూర్తితో తెలంగాణలో కూడా బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు ముందుకు వస్తున్నారని, రానున్న ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమని అందెల ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, బిజెపి ప్రధాన కార్యదర్శులు, ధ్యాసని తిరుపతిరెడ్డి ఇందిరావత్ రవి నాయక్ సిద్దాల శ్రీనివాస్. మాజీ కార్పొరేటర్లు లీల రవి నాయక్. ఏ బీమ్ రాజ్. రాష్ట్ర నాయకులు చవ్వ శ్రావణ్, అరుణ ప్రభాకర్ రెడ్డి, మల్లేష్ ముదిరాజ్, శీను నాయక్, గడ్డం దాసు మన్యం రవీందర్ రెడ్డి, మల్లేష్ ముదిరాజ్, రాఘవేందర్, బొంత కృష్ణ, మాజీ కార్పొరేటర్లు, బిజెపి సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన తూనికలు కొలతల శాఖ ఖమ్మం జిల్లా అధికారి



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** తూనికలు కొలతల శాఖ ఖమ్మం జిల్లా అధికారి ప్రవీణ్ కుమార్ రూ.5 వేలు లంచం తీసుకుంటూ సోమవారం ఏసీబీ అధికారులకు చిక్కారు. వేబ్రిడ్జి ధ్రువీకరణ పత్రం కోసం ఓ ఏజెంట్ నుంచి రూ.10 వేలు డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. వారి సూచనతో కార్యాలయంలో నగదు అందజేస్తుండగా డీఎస్పీ రమేశ్ బృందం దాడి చేసి పట్టుకుంది.

# వికలాంగుల హక్కులను ఉల్లంఘించి, అసమానతలను పెంచే కేంద్ర బడ్జెట్



## నాన్‌టీచింగ్ అసోసియేషన్, టైమ్ స్కేల్ వర్కర్స్ తరపున ఉపకులపతి దండా రాజిరెడ్డికి సన్మానం

**గండిపేట(క్రైం మిర్రర్):** శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగులకు మెడికల్ రీయింబర్స్, టైమ్ స్కేల్ వర్కర్స్‌కి కంపెన్సేషన్ గ్రాట్యూటీ మూడు లక్షల ప్రొసీడింగ్స్ ఇచ్చినందుకు నాన్‌టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షులు పోతురాజు యాదయ్య ఉపకులపతి డాక్టర్ దండా రాజిరెడ్డికి పుష్పగుచ్చాలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఏ.భగవాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ రీసెర్చ్ స్టేషన్లు ఆశ్వారావుపేట నుంచి రామారావు, రమణ, శ్రీనివాస్, సంగారెడ్డి నుంంచి రత్నయ్య, జబ్బార్, కిషన్, కొండా మల్లేపల్లి నుంచి శ్రీనివాసులు, వెంకటేష్, మల్యాల నుంచి అమీర్, వెంకన్న, నాన్ టీచింగ్ అసోసియేషన్ ముఖ్య కార్యదర్శి ఏ.చెంచు రామయ్య, క్యాబినెట్ సభ్యులు రజినీకాంత్, రాజేశ్వరి, వెంకటేష్, దీపారాణజ, వంశీకృష్ణగౌడ్, రత్నకాంత్, అనిల్‌రెడ్డి, వెంకటస్వామి, ముఖేష్, శ్రీకాంత్, బెంజమిన్, విజయ్‌కుమార్, హరికృష్ణ, పెరిరెడ్డి, చంటి, ఉదయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఎంఓయూలతో యువతను వంచన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: కప్పాటి పాండురంగా రెడ్డి




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నకిలీ కంపెనీలతో బూటకపు ఒప్పందాలు కుదుర్చుకుంటూ, లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయంటూ తెలంగాణ ప్రజలను, ముఖ్యంగా యువతను పక్కదోవ పట్టిస్తోందని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి ఆరోపించారు. విలేకర్లతో కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటిస్తున్న పెట్టుబడులన్నీ కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, ఉనికిలోనే లేని కంపెనీలు, లేదా నకిలీ కంపెనీలతో ఎంఓయూలు చేసుకుంటూ, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని, ?నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు వాస్తవ దూరమైన ప్రకటనలతో మరోసారి యువతను మోసం చేస్తోందని, ఈ దొంగ ఒప్పందాల వెనుక ఉన్న అసలు వాస్తవాలను బయటపెట్టాలని, ప్రజలకు నిజాయితీగా సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఉదాహరణకు, గతంలో అమెరికా పర్యటనలో 'స్వచ్ బయో' వంటి కంపెనీలతో 1000 కోట్ల ఒప్పందమని గొప్పలు చెప్పారు తీరా చూస్తే అది ఎంఓయూకి కేవలం రెండు వారాల ముందే పుట్టిన కంపెనీ అని తేలిందని, ఇలా ఉనికిలో లేని కంపెనీలు, అడ్రస్ లేని సంస్థలతో ఫోటోలకు ఫోజులివ్వడం తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిందేమీ లేదని, ప్రభుత్వం ఇప్పటికైనా కల్లబొల్లి మాటలు కట్టిపెట్టి, చిత్తశుద్ధితో కూడిన పాలన అందించాలని ఆయన హితవు పలికారు.

## మానవత్వం చాటుకున్న మారగోని సుధీర్

### దివంగత లాలయ్య కుటుంబానికి ఆర్థిక చేయూత

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** మండలంలోని రాజాపేటతండా గ్రామానికి చెందిన, లాలయ్య ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఆయన మృతితో పుట్టెడు దుఃఖంలో ఉన్న, లాలయ్య కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు మారగోని సుధీర్ కుమార్ పరామర్శించి, తమ వంతు అండగా నిలిచారు. దశదినకర్మకు ఐదు వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. కష్టకాలంలో వారి కుటుంబానికి తోడుగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. ?ఈ సేవా కార్యక్రమంలో సుధీర్ కుమార్ వెంట, గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడంలో, యువత పాత్ర అధికంగా ఉండాలన్నారు. మానవత్వంతో స్పందించి ఒక పేద కుటుంబానికి అండగా నిలవడం మనందరి బాధ్యతని చెప్పారు. రాబోయే రోజుల్లో కూడా గ్రామ ప్రజల కష్టసుఖాల్లో, పాలుపంచుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామయువకులు పాల్గొన్నారు.



### 0.0286 శాతం నిధులతో వికలాంగుల అభివృద్ధి ఎలా సాధ్యం?

### ఫిబ్రవరి 2న జిల్లా కేంద్రాల్లో బడ్జెట్ పత్రాలను దగ్ధం

### ఎన్ పి ఆర్ డి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు

### ఖమ్మం జిల్లా ప్రధాన అధ్యక్షులు డోన్ వాన్ నాగరాజు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పత్రాలను దగ్నం చేయడం జరిగింది



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** వికలాంగుల హక్కులను ఉల్లంఘిస్తుందని, అసమానతను పెంపొందిస్తుందని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఖమ్మం జిల్లా కమిటీ పేర్కొంటుంది. మూడో సారి కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2026--27 మినహాయింపు పథాన్ని కొనసాగిస్తుందని, ఇది అసమానత మరియు ఉపాంతీకరణను తీవ్రతరం చేసే స్పష్టమైన కార్పొరేట్ అనుకూల మరియు ధనిక అనుకూల పక్షపాతాన్ని ప్రతిబింబిస్తుంది. వికలాంగుల విషయంలో, ఈ బడ్జెట్ నిర్లక్ష్యం కాదు, హక్కులను చురుకుగా తిరస్కరించడాన్ని సూచిస్తుంది. వికలాంగుల హక్కుల చట్టం, 2016 ప్రకారం, భారత రాష్ట్రం చట్టబద్ధంగా సమానత్వం, వివక్షత లేని మరియు వికలాంగుల పూర్తి భాగస్వామ్యాన్ని నిర్ధారించాల్సిన బాధ్యత ఉంది. ఈ చట్టం సమ్మిళిత విద్య, ఆరోగ్య సంరక్షణ, ఉపాధి, సామాజిక భద్రత, అందుబాటులో ఉన్న గృహనిర్మాణం, రవాణా మరియు ప్రజా సేవల హక్కులకు హామీ ఇస్తుంది. అయినప్పటికీ ఈ బడ్జెట్‌లోని నిబంధనలు ఈ చట్టబద్ధమైన హక్కులను వాస్తవికతలోకి అనువదించడంలో ఎటువంటి తీవ్రతను చూపించవు. వికలాంగుల సాధికారత శాఖ ( డి ఈ పిడబ్ల్యుడి ) కు మొత్తం కేటాయింపులలో స్వల్ప పెరుగుదల ఉన్నప్పటికీ, ఈ పెరుగుదల ప్రధానంగా ప్రకటించిన రెండు కొత్త పథకాలకు వెళుతుంది. మొత్తం బడ్జెట్ కేటాయింపులలో కేటాయింపులు 0.0286 శాతం మాత్రమే ఉన్నాయి, ఇది జిడిపి లో దాదాపు 0.008 శాతం.దివ్యాంగ్జన్ కౌశల్ యోజన అని పిలవబడేది వికలాంగులకు ఉపాధిని కల్పించడంలో విఫలమైన అసమర్థమైన నైపుణ్య శిక్షణ పథకాల యొక్క మరొక పునరావృతం. నిధులు ఎక్కువగా శిక్షణా సంస్థలకు ప్రవహిస్తాయి, అర్థవంతమైన నైపుణ్య అభివృద్ధి లేదా ఉద్యోగ నియామకానికి తక్కువ ఆధారాలు ఉన్నాయి. అదేవిధంగా, దివ్యాంగ్జన్ సహారా యోజన కొత్తగా ఏమీ అందించదు; ఇది ఈ ప్రభుత్వం గతంలో ఉపసంహరించుకున్న సహాయాలు మరియు సహాయక పరికరాల తయారీకి ాూ×వీజూ కి బడ్జెట్ మద్దతు యొక్క పునఃప్యాకేజింగ్. అయితే, ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే వికలాంగుల అమలు చట్టం కోసం పథకానికి మద్దతు తగ్గడం.కీలకమైన కేంద్ర పథకాలు, విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి మరియు వ్యవసాయానికి కేటాయింపులలో తీవ్ర తగ్గింపులు వికలాంగులకు మరియు వారి కుటుంబాలకు తీవ్ర పరిణామాలను కలిగిస్తాయి. ఈ కోతలు పాఠశాలలకు అందుబాటులో లేకపోవడం, భరించలేని ఆరోగ్య సంరక్షణ, ఆకలి, అసురక్షిత గృహాలు మరియు జీవనోపాధి అభద్రతకు దారితీస్తాయి. ఆహారం మరియు వ్యవసాయ మద్దతులో కోతలు ముఖ్యంగా గ్రామీణ వికలాంగులను తీవ్రంగా దెబ్బతీశాయి, ఇక్కడ వైకల్యం మరియు పేదరికం చాలా తీవ్రంగా కలుస్తాయి. ముఖ్యంగా, ఇందిరా గాంధీ వికలాంగుల పెన్షన్ పథకంలో ఎటువంటి మెరుగుదల జరగలేదు, ఇది 2012 నుండి నెలకు ?300 వద్ద స్తంభించిపోయింది. మూలధన వ్యయ కోతలు అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, రవాణా మరియు సహాయక సాంకేతిక పరిజ్ఞానాలలో పెట్టుబడులను నిలిపివేసాయి – ఆర్ పి డబ్ల్యు డి చట్టం కింద తప్పనిసరి చేయబడిన ప్రాంతాలు. ప్రాప్యత అనేది పొదుపు చర్యలకు నష్టం కలిగించదు. చాలా వైకల్య సంబంధిత పథకాలను అమలు చేయడానికి బాధ్యత వహించే రాష్ట్ర ప్రభుత్వాలు, తగ్గిన కేంద్ర బదిలీలు మరియు బలహీనమైన జిఎస్టి వసూళ్లు, పెన్షన్లు, పునరావాసం మరియు మద్దతు సేవల ద్వారా ఆర్థికంగా ఉక్కిరిబిక్కిరి చేయబడుతున్నాయి. వికలాంగుల కోసం, ఆర్థిక మంత్రి ప్రయోగించిన "ఆర్థిక క్రమశిక్షణ" అంటే క్షీణిస్తున్న సంక్షేమం, ప్రజా సేవలను బలహీనపరచడం మరియు మనుగడ ఖర్చులు పెరగడం. కార్పొరేషన్లు మరియు సంపన్నులకు పన్ను రాయితీలు ఇవ్వబడుతున్నప్పటికీ, మన హక్కులను అమలు చేయగలిగేలా చేసే ఖర్చులు క్రమపద్ధతిలో తగ్గించబడతాయి. ప్రభుత్వం ప్రగతిశీల పన్నులను అనుసరించడానికి నిరాకరిస్తుంది మరియు వ్యయ కుదింపుపై ఆధారపడుతుంది, ఇది ప్రజా వ్యవస్థలు మరియు సామాజిక భద్రతా చర్యలపై ఎక్కువగా ఆధారపడిన వికలాంగులకు కూడా అసమానంగా హాని కలిగిస్తుంది. వైకల్య హక్కులను ఉల్లంఘించే మరియు అసమానతను పెంచే బడ్జెట్ ఆమోదయోగ్యం కాదు. ఖర్చు కోతలను రద్దు చేయాలని, (ఆర్ పి డబ్ల్యు డి) చట్టం అమలుకు కేటాయింపులను పెంచాలని (ఎన్ పి ఆర్ డి )డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమం నందు సిరికొండ ఉపేందర్, మరాఠి లక్ష్మణ్, పోతనబోయిన పెరుమాళ్ళు, అశోక్, అబ్రహం, వెంకటేశ్వర్లు, లలిత, హసీనా, యాకుబ్, నిషా, శ్రీనివాసరావు, జగదీష్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల భవిష్యత్ మార్చేది పాఠశాలలో ఉపాధ్యాయులే : సర్పంచ్ పాలకూరి రమాదేవి



### బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ

### మెనూ ప్రకారం భోజనం అందించాలి

### మౌలిక వసతులపై పై అధికారుల దృష్టికి తీసుకెళ్తా

### సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవాలని సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ అన్నారు..మునుగోడు మండల కేంద్రంలోని కమ్మగూడెంలో గల మహాత్మా జ్యోతిబా పూలే బాలికల పాఠశాలను సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు..విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు..వంటగది,స్టోర్ రూమ్ లోని సరుకులు బియ్యం, నూనె పప్పు దినుసులు, వంట సరుకులను,మెనూ రిజిస్టర్ ను పరిశీలించారు..విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు...పాఠశాలలో జరిగిన మాక్ డ్రిల్ ,ప్రేర్ లో పాఠశాల విద్యార్థులు సర్పంచ్ కు ఘనంగా స్వాగతం పలికారు ..విద్యార్థుల నుండి సర్పంచ్ గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ తీర్చదిద్దేదీ పాఠశాలలో ఉపాధ్యాయులే అన్నారు. .విద్యార్దులు కష్టపడి చదివి పాఠశాలకు గ్రామానికి తమ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు..కచ్చితంగా మెనూ పాటించాలన్నారు..పాఠశాలలో మెరుగయిన సౌకర్యాలు కల్పించడానికి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధికి సహకరిస్తామన్నారు..పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యరాణి,వార్డు సభ్యులు పందుల గంగాధర్ పాఠశాల సిబ్బంది విద్యార్దులు ఉన్నారు...



## మున్సిపాలిటీలో అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ

### రెండవ రోజు 13 మంది నామినేషన్లు ఉపసంహరణ...

### మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రాంరెడ్డి

**చౌటుప్పల్. ఫిబ్రవరి 02, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలు 2026 ప్రక్రియలో భాగంగా 2వ రోజు 13 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను స్వచ్ఛందంగా ఉపసంహరించుకున్నట్లు సహాయ జిల్లా ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రామ్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీలోని వివిధ వార్డుల నుండి పోటీలో ఉన్న అభ్యర్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ ఉపసంహరణ పత్రాలను సమర్పించినట్లు ఆయన పేర్కొన్నారు.

**నామినేషన్లు ఉపసంహరించుకున్న వారి వివరాలు:**

పెద్దగోని పారిజాత 2వ వార్డు, ప్రవీణ పర్నే 3వ వార్డు, పర్నే రజిత 3వ వార్డు, సంధ్యా వెన్ రెడ్డి 7వ వార్డు, నందగిరి భీమయ్య 8వ వార్డు, గోశిక నరసింహ 9వ వార్డు, వనం ధనంజయ 9వ వార్డు, వెన్ రెడ్డి సంధ్య 11వ వార్డు, బొంగు మహేష్ 12వ వార్డు, బత్తుల వాణి 16వ వార్డు, పుడుత మంజుల 18వ వార్డు, మోగుదాల రమేష్ 19వ వార్డు, మానస సురవి 19వ వార్డుల నుండి అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం గడువు ముగిసే సమయానికి మంగళవారం అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ వెల్లడించారు.ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అభ్యర్థులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## వంజరివాడ అంగన్వాడీ కేంద్రంలో కొత్త గర్భిణీల రిజిస్ట్రేషన్...!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** వంజరివాడ1 అంగన్వాడీ కేంద్రములో సిడి పి ఓ మమత ఆధ్వర్యములో కొత్త గర్భిణీలు 2 రిజిస్ట్రేషన్ లు చేయడం జరిగినది మరియు వారి యొక్క బరువులు,ఎత్తులు చూసి పోషణ ట్రాకర్ మరియు ఎన్ హెచ్ టి ఎస్ ఆపులలో గుర్తించినైనది మరియు ఆరు నెలల నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లల యొక్క బరువులు ఎత్తులు తీయడం జరిగినది వారి యొక్క పెరుగుదల పర్యవేక్షణ గుర్తించినది ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు బాలామృతం మరియు ఎగ్స్ టి హెచ్ ఆర్ ఇంటికి పంపిణి చేయడము జరిగినది కొత్త గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలు టిటి ఇంజక్షన్స్ పోషకాహారం బరువు ఆరోగ్య సలహాలు ఇవ్వడం జరిగినది శ్యామ్ మరియు మ్యామ్ పిల్లల యొక్క బరువులు ఎత్తులు తీసి గుర్తించడం జరిగినది మరియు తల్లులు పిల్లల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు ఆహారం ఆరోగ్యం బల అమృతం ఎగ్స్ తప్పని సరిగా రోజు ఇవ్వవలెన నీ తల్లులకు అవగాహన కలిగించినదిఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు బాలింతలు తల్లులు పిల్లలు అంగన్వాడీ టీచర్ జ్యోతి పాల్గొనరు.



# రైతులకు స్థిర ఆదాయానికి సమీకృత వ్యవసాయం ఉత్తమ మార్గం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 02:** రైతులకు స్థిరమైన, నిరంతర ఆదాయం సాధించేందుకు సమీకృత వ్యవసాయ విధానం ఉత్తమ మార్గమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగు గ్రామంలో రైతు పడిగా ప్రశాంత్ ఏర్పాటు చేసిన సమీకృత వ్యవసాయ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అమలు చేస్తున్న సమీకృత, ఆధునిక వ్యవసాయ పద్ధతులను ఆయన పరిశీలించారు. ఈ సమీకృత వ్యవసాయ కేంద్రంలో ఆకుకూరలు, మునగతో పాటు వివిధ రకాల పండ్ల మొక్కలను పూర్తిగా డ్రిప్ ఇరిగేషన్ విధానంలో సాగు చేస్తున్న తీరును కలెక్టర్ ప్రశంసించారు. నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్నందుకు రైతు పడిగా ప్రశాంత్‌ను అభినందించారు. అలాగే యూనిట్‌లో కొనసాగుతున్న కొర్రమీను చేపల పెంపకం, మేకల పెంపకం, బ్యాక్‌యార్డ్ మదర్ యూనిట్, డక్స్ యూనిట్‌లను కూడా పరిశీలించి, వాటి నిర్వహణపై రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ తరహా సమీకృత వ్యవసాయ యూనిట్లు జిల్లాలోని ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తాయని కలెక్టర్ అన్నారు. అనంతరం మైలవరం గ్రామంలో రైతు మాడె కృష్ణవేణి ఏర్పాటు చేసిన కౌజు పిట్టల యూనిట్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ యూనిట్‌ను కేవలం రూ.25,000/- తక్కువ పెట్టుబడితో షెడ్ నిర్మాణం, ఫెన్సింగ్, కౌజు పిల్లలు, ఫీడ్ మరియు అవసరమైన పరికరాలతో ఏర్పాటు చేసిన విధానాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. తక్కువ పెట్టుబడితో గ్రామీణ మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ యూనిట్లను జిల్లాలో విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని , జిల్లాలో ఈ విధంగా 500 కౌజు పిట్టల యూనిట్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే మైలవరశీ గ్రామానికి చెందిన యువ రైతు కుంజా సందీప్ అమలు చేస్తున్న ప్రకృతి సేంద్రియ వ్యవసాయ విధానాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. అనేక రకాల సమీకృత పంటల సాగుతో పాటు జీవామృతం, పంచగవ్య వంటి సేంద్రియ ఎరువుల తయారీ యూనిట్లను పరిశీలించి, సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల సారవంతత పెరిగి, సాగు ఖర్చులు తగ్గడంతో పాటు రైతులకు దీర్ఘకాలిక లాభాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా యువ రైతు కుంజా సందీప్‌ను కలెక్టర్ అభినందిస్తూ, సేంద్రియ సాగును మరింత విస్తృతంగా చేపట్టాలని పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ గ్రామంలోని యువ రైతులకు సమీకృత వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు సుజాతనగర్‌లోని రవి హైబ్రిడ్ సీడ్స్ కేంద్రాన్ని సందర్శించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, సమీకృత వ్యవసాయ విధానం రైతులకు స్థిరమైన, నిరంతర ఆదాయాన్ని అందించే ఉత్తమ మార్గమని తెలిపారు. ఒకే వ్యవసాయ క్షేత్రంలో పంటల సాగుతో పాటు పశు పోషణ, పక్షుల పెంపకం, చేపల పెంపకం వంటి అనుబంధ కార్యకలాపాలను సమన్వయంతో చేపట్టడం వల్ల సాగులోని ప్రమాదాలు తగ్గి లాభాలు పెరుగుతాయని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక సాగునీటి పద్ధతుల వినియోగంతో నీటి వృథా తగ్గి దిగుబడులు మెరుగుపడతాయని అన్నారు. తక్కువ పెట్టుబడితో కౌజు పిట్టల యూనిట్లు, బ్యాక్‌యార్డ్ యూనిట్లు, సేంద్రియ వ్యవసాయం వంటి కార్యక్రమాలు గ్రామీణ యువత, మహిళలకు మంచి ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని తెలిపారు. జిల్లాలో ఈ తరహా మోడల్ యూనిట్లను విస్తృతంగా ఏర్పాటు చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకయ్య,సంబంధిత శాఖల అధికారులు, స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓ వివాహిత హుస్సేన్ సాగర్ లో దూకి ఆత్మహత్య

### హుస్సేన్ సాగర్ నుండి మృతదేహాన్ని బయటకు తీసిన లేక్ పోలీసులు

### విజయలక్ష్మిగా గుర్తించిన కూకట్ పల్లి పోలీసులు



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 02 (క్రైమ్ మిర్రర్) :** ఓ వివాహిత నగరంలోని హుస్సేన్ సాగర్ లో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కూకట్ పల్లి మైత్రి నగర్ కి చెందిన టి విజయలక్ష్మి (26) గత నెల 31 తేదీన ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లే సమయంలో తన తల్లికి రెండు రోజుల్లో వస్తానని చెప్పి వెళ్లిపోయింది. కాగా తన తల్లి ఫోన్ ద్వారా సంప్రదించగా ఎంతకీ స్పందించకపోవడంతో భయాందోళనకు గురై తన స్నేహితులను వివరాలు అడిగి తెలుసుకుని ఎంతకీ తన ఆచూకీ లభించకపోవడంతో విజయలక్ష్మి కజిన్ బ్రదర్ కు విషయం తెలుపగా ఆదివారం కూకట్ పల్లి పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. సోమవారం లేక్ పోలీసుల నుంచి గుర్తు తెలియని మృతదేహం గురించి కూకట్ పల్లి పోలీసులకు సమాచారం అందించగా విజయలక్ష్మి గా గుర్తించారు. లేక్ పోలీసులు కేసును కూకట్ పల్లి పోలీసులకు బదిలీ చేశారు. కూకట్ పల్లి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ పోలీసుల నిఘా: అక్రమ మద్యం పట్టివేత




**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 2 (క్రైమ్ మిర్రర్):** రాబోయే మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా పట్టణంలో పోలీసులు నిఘా ముమ్మరం చేశారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపులపై సోమవారం దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు.ఎస్సై శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని కాకతీయ కాలనీకి చెందిన మూడ్ లాల్ సింగ్ (50) అనే వ్యక్తి తన నివాసంలోనే అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు పోలీసులకు ముందస్తు సమాచారం అందింది. ఈ మేరకు పోలీసులు సదరు వ్యక్తి ఇంటిపై ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ తనిఖీల్లో సుమారు 12 లీటర్ల మద్యం లభ్యమైందని, దీని విలువ సుమారు 5,000 రూపాయలు ఉంటుందని ఎస్సై పేర్కొన్నారు. మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని, నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఎస్సై శ్రీధర్ స్పష్టం చేశారు. ఎన్నికల దృష్ట్యా అక్రమంగా మద్యం నిల్వ చేసినా, అమ్మినా సహించేది లేదని హెచ్చరించారు.ఎన్నికల నియమావళిని అతిక్రమించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీధర్ హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే వేముల వీరేశం

### ఘనంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు, కేక్ కటింగ్ కార్యక్రమం





**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అనంతరం చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 08, 10 వార్డుల్లో ప్రచారం నిర్వహించి, చెయ్యి గుర్తుకు ఓటు వేయాలి అభ్యర్థించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత, నాయకులు తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ---కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అవుతుంది రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిట్యాల పట్టణ అభివృద్ధికి రూ.15 కోట్ల నిధులు మంజూరు చేశామని తెలిపారు. చిట్యాల పట్టణంలో ఫ్లే ఓవర్ (ఫ్లై ఓవర్) నిర్మాణం చేపడుతున్నాం.. గత ఐదు సంవత్సరాలుగా చిట్యాల పట్టణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు.రానున్న రోజుల్లో ప్రతి వార్డులో సిసి రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థలు నిర్మించి చిట్యాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది తెలిపారు ఈ కార్యక్రమంలో కాటం వెంకటేశం, గుడిపాటి లక్ష్మీ నరసింహ, పోకల దేవదాస్ ,మారగోని ఆంజనేయులు, వనమా వెంకటేశ్వర్లు, పాటి మాధవరెడ్డి , చిన్న మల్లయ్య,గుండెబోయిన సైదులు, బెల్లి సత్తయ్య, ఎరుపుల పరమేష్, కుక్కల మోహన్, దివాకర్ రెడ్డి, ఎస్.కె ఇబ్రహీం, కొసనం అశోక్,సిలువేరు శేఖర్, జిట్టా రవి, కళ్ళెం నరసింహ, సల్ల రాజు,ఇమ్రాన్, సైదులు, సాయి పాల్గొన్నారు

# పసి ప్రాణాలకు పోలీసుల 'నేస్తం'

### నల్లగొండలో రికార్డ్ స్థాయిలో 118 మంది బాలకార్మికుల రెస్క్యూ



**నల్లగొండ నిఘా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):-** పలకా బలపం పట్టి బడిబాట పట్టాల్సిన బాల్యం.. హోటళ్లు, ఇటుక బట్టీలు, మెకానిక్ షెడ్డుల్లో మగ్గిపోతోంది. వెట్టిచాకిరీ కోరల్లో చిక్కుకున్న ఆ పసి బాల్యాన్ని కాపాడేందుకు, నల్లగొండ జిల్లా పోలీసు శాఖ, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ నేతృత్వంలో చేపట్టిన, 'ఆపరేషన్ స్మైల్' అద్భుత ఫలితాలను అందించింది. ఒక్క జనవరి నెలలోనే రికార్డ్ స్థాయిలో బాలలను రక్షించి, వారి జీవితాల్లో వెలుగులు నింపారు. ?కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు, రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన, ఈ స్పెషల్ డ్రైవ్‌లో జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టింది. 118 మందిలో (105 మంది బాలురు, 13 మంది బాలికలు ఉన్నారని, ఇందులో 92 కేసులు నమోదు అయినట్లు సమాచారం.. రక్షించబడిన వారిలో మెజారిటీ పిల్లలు బీహార్, ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వారుగా పోలీసులు చెప్పారు. అడిషనల్ ఎస్పీ రమేష్ పర్యవేక్షణలో ఏహెచ్.టియు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ విభాగాల అధికారులు సంయుక్తంగా ఈ టీమ్‌లలో పాల్గొన్నారు.కేవలం పిల్లలను రక్షించడమే కాకుండా, ఆ పిల్లల భవిష్యత్తుపై పోలీసు శాఖ ప్రత్యేక శ్రద్ధ చూపింది. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సమక్షంలో పిల్లలకు, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. చదువుకోవాల్సిన వయసులో పనులకు పంపడం వల్ల కలిగే అనర్థాలను వివరించి, చిన్నారులను తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. చట్టాన్ని అతిక్రమించి చిన్నారులతో పనులు చేయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడైనా వీధి బాలలు, బాల కార్మికులు, ముష్టి మాఫియా చేతుల్లో బందీలుగా ఉన్న పిల్లలు కనిపిస్తే, వెంటనే కింది నంబర్లకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ కోరారు: డయల్ -100 చైల్డ్ హెల్ప్ లైన్ -1098 స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాల్సినదిగా కోరారు. ?ఈ ఆపరేషన్‌లో ప్రతిభ కనబరిచిన ఏ.హెచ్.టి.యు సిబ్బందికి, ఇతర విభాగాల అధికారులకు ఎస్పీ అభినందనలు తెలిపి, వారికి ప్రత్యేక రివార్డులను ప్రకటించారు..



# కాంగ్రెస్ కయ్యానికి తెర.. మిర్యాలగూడలో 48 వార్డులపై గెలుపు లక్ష్యం

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఫిబ్రవరి 2:** మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలకు తెరపడింది. 48 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలని పార్టీ నాయకులు నిర్ణయించారు.మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులతో మునిసిపల్ ఎన్నికలపై సమీక్ష సమావేశం, పోటీ చేసే అభ్యర్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) మాట్లాడుతూ..మునిసిపల్ ఎన్నికల్లో నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్, మాజీ మునిసిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్‌ల నాయకత్వంలో 48 వార్డుల్లో విజయం సాధించాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఐక్యతతో ముందుకు సాగితే మిర్యాలగూడ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి వార్డులో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సూచించారు.

# ఫిబ్రవరి 4న మిర్యాలగూడకు సీఎం రేవంత్ రెడ్డి

## ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలి: జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్





**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఫిబ్రవరి 2:** ఈనెల 4వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిర్యాలగూడ మండల పర్యటన నేపథ్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లను తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో కలిసి మిర్యాలగూడ సమీపంలోని గూడూరు శివారులో ఏర్పాటు చేయనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభ ప్రాంగణం, హెలిప్యాడ్ తదితర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేపట్టాలని అధికారులకు సూచించారు .బహిరంగ సభ వేదిక, సభకు హాజరయ్యే ప్రజలకు సరిపడా కుర్చీలు, తాగునీరు, బ్యారికేడింగ్, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శిలాఫలకాలు తదితర సౌకర్యాలు సమర్థవంతంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే బహిరంగ సభకు వచ్చే అప్రోచ్ రోడ్లు, హెలిప్యాడ్, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా వివిధ శాఖలకు కేటాయించిన విధులను తూచా తప్పకుండా పాటించాలని, సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్రాజు, ఆర్ అండ్ బి ఈఈ శ్రీధర్ రెడ్డి, డీపీఓ శంకర్ నాయక్, స్థానిక మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాస్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రియుడ్ని సొంతం చేసుకోవాలనే మమతపై పెట్రోల్ దాడి వివరాలు వెల్లడి

### సర్కిల్ ఇన్స్పెక్టర్ దూది రాజు



ప్రియుడు నాగేష్ ను సొంతం చేసుకోవాలని నేపముతో వారి భార్య మమతపై పెట్రోల్ దాడి చేసిన ఘటనలో జంట హత్యలకు నిందితురాలు మీసాల సుజాతను పోలీసులు అరెస్టు చేసి సోమవారం రిమాండ్ కు పంపించడం జరిగింది. నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ దూది రాజు విలేకరుల సమావేశంలో తెలిపారు. మండలం పరిధిలోని కేతేపల్లి గ్రామంలో జనవరి 31న కుందేల నాగేష్ భార్య మమతపై అజయ్ గ్రామానికి చెందిన మీసాలు సుజాత పెట్రోల్ పోసి నిప్పంటించింది. అనంతరం నేరుగా పోలీస్ స్టేషన్ కి వెళ్లి లొంగిపోయింది. ఈ ఘటనలో మమతతో పాటు ఆరు నెలలకు కుమారుడు అద్విక్ సందన్ మరణించాడు. సుజాత నాగేష్ తో అక్రమ సంబంధం పెట్టుకున్న విషయం మమత తల్లిదండ్రులకు చెప్పడంతో నగేష్ ను పెద్దమనుషుల సమక్షంలో తల్లిదండ్రులు నాగేష్ మందలించి సంధి చెప్పి కాపురం చేసుకునే విధంగా చేశారు అప్పటినుండి నాగేష్ తన భార్య పిల్లలతో కలిసి ఉంటుండగా సుజాతను దూరం పెట్టడం ఫోన్ సైతం లిఫ్ట్ చేయకపోవడంతో సుజాత కోపం పెంచుకొని ఎలాగైనా నగేష్ ను దక్కించుకోవాలనే దురుద్దేశంతో మమతను మట్టుపెట్టాలని అవకాశం కోసం చూస్తూ శనివారం గ్రామంలో ఉన్న కిరణ్ షాపుకు వెళ్లి ఒక బాటిల్ లో పెట్రోల్ తీసుకొని ఇంటి వద్దకు వచ్చి అట్టి పెట్రోలును ఆరలీటర్ కట్ చేసుకున్న బాటిల్ లో పోసి తర్వాత ప్లాన్ ప్రకారం ఒకవేళ పెట్రోల్ పోసిన తర్వాత ఏదైనా మిస్ అవుతుందనే ఉద్దేశంతో ఒక సంచిలో కత్తి కారంపొడి ని కూడా తీసుకొని మమత ఇంటికి వెళ్ళగ మమతా చంటి బిడ్డను సంకలో పెట్టుకొని పాలిస్తుండగా వెంటనే పెట్రోల్ పోసి నిప్పంటించడం జరిగింది. దాంతో మమతా పూర్తిగా మంటలు అంటుకోగా చంకలో ఉన్న కుమారుడు అద్విక్ నందన్ దూరంగా విసిరేసి రోడ్లపై పరిగెత్తి పూర్తి కాలిపోవడంతో రోడ్డుపై పడి అక్కడికక్కడే మరణించింది. తన చిన్నబ్బాయి అద్విక్ నందన్ 80% గాయాలయ్యాయి. బాబును హాస్పిటల్ కు తరలిస్తూ ఉండగా మార్గమధ్యంలోని చనిపోవడం జరిగింది. ఇదంతా సుజాత నాగేష్ ని తన వశం చేసుకోవాలని ఈ యొక్క దుశ్చర్యకు పాల్పడిందని సి ఐ రాజు వివరించారు. అంతరం సుజాతను జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో నాంపల్లి సబ్ ఇన్స్పెక్టర్ లింగారెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లాకప్ డెత్ పై పోలీసులకు అనుకూల రిపోర్టులు

### ఎస్సై ని కాపాడుతున్న ఎమ్మెల్యే మంత్రి



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** లాకప్ డెత్ లో చనిపోయిన రాజేష్ వలే ఏ దళిత బిడ్డ కు అన్యాయం జరగకుండా చూసుకుంటానని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కర్ల రాజేష్ సంతాప సభ కు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ల రాజేష్ అరెస్టు నుండి లాకప్ డెత్ వరకు పోలీసుల వ్యవహారించిన తీరు సరిగా లేదని, ఎమ్మెల్యే ప్రోత్సాహంతోటే చిత్రహింసలకు గురిచేసి చావుకు కారకులయ్యారని తెలిపారు. రాజేష్ పై వచ్చిన ఫిర్యాదు నుండి ఎఫ్ఐఆర్ , రిమాండ్ నమోదు అన్ని పొంతన లేకుండా పోలీసులకు అనుకూలంగా రిపోర్టులను తయారు చేచశారని అన్నారు.పోస్టుమార్టం సమయంలో పోలీసులు ఉండరాదని మానవ హక్కుల కమిషన్ సూచించిందని అన్నారు . రాజేష్ పోస్టుమార్టం సమయంలో పోలీసులే దగ్గర ఉండి చేయించారని, పోస్టుమార్టం చేయాల్సిన డాక్టర్ను మార్చటం, పోస్టుమార్టం వీడియో తీయడానికి కోదాడ నుండి వీడియో గ్రాఫర్ ను ఎలా తీసుకొచ్చారని ప్రశ్నించారు. మరియమ్మ లాకప్ డెత్ విషయంలో కెసిఆర్ ప్రభుత్వం వెంటనే స్పందించిందని, రాజేష్ విషయంలో ఇంత జరిగినా అధికార పక్షం పార్టీ ఎమ్మెల్యే మంత్రి స్పందించకపోవడం విచారకరమని తెలిపారు.ప్రతిపక్ష పార్టీలు నాయకులు కనీసం రాజేష్ కుటుంబాన్ని ఓదార్పుకు కూడా రాకపోవడం తీవ్ర ఆవేదనకు గురి చేసిందని తెలిపారు. రాజేష్ లాకప్ డెత్ విషయంలో ఏ వన్ గా ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఎస్సైని స్థానిక ఎమ్మెల్యే మంత్రి కాపాడుతున్నారని, రాబోయే ఎన్నికల్లో కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గం మా సత్తా చూపిస్తామని సవాల్ విసిరారు. కర్ల రాజేష్ ఉదాంతంపై దోషులకు శిక్ష పడే వరకు పోరాడుతామని, ఏ దళిత బిడ్డకు ఇలాంటి సంఘటన గురికాకుండా చూసుకుంటామని అన్నారు. ఈనాటి కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, గంట నాగయ్య,మద్ది సంజీవరెడ్డి,సర్పంచ్ లు అంజపల్లి నర్సమ్మ లక్ష్మయ్య, గార్దుల లింగరాజు యాదవ్, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌ను అడ్డుకోవడం సరికాదు

### లోక్‌సభలో ప్రభుత్వ తీరును తప్పపట్టిన శశిథరూర్

న్యూఢిల్లీ: రాహుల్ గాంధీ లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలపై అధికార పక్షం అతిగా స్పందించిందని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ వ్యాఖ్యానించారు. మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణెళి రాసిన పుస్తకం లోని విషయాలతో వచ్చిన ఒక ఆర్టికల్‌ను రాహుల్ తన ప్రసంగంలో ప్రస్తావిస్తుండగా అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం తలెత్తి సభ వాయిదా పడింది. అనంతరం మీడియా సమావేశంలో రాహుల్‌కు బాసటగా శశిథరూర్ స్పందించారు. తన ఆందోళనను బయటపెట్టే అవకాశం ఆయనకు ఎప్పుడూ రాలేదు' అని శశిథరూర్ పేర్కొన్నారు. ఆ కథనం బలగాలను కానీ సైనికులను కానీ తప్పుపట్టలేదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న, తీసుకోకుండా పోయిన కొన్ని అంశాలను మాత్రమే రాహుల్ గాంధీ ప్రస్తావించాలనుకున్నారని, దానికి ప్రభుత్వం అంత అతిగా స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. రాహుల్ లేవనెత్తాలనుకున్న అంశం గురించి ప్రజలకు తెలిసిందేనని, ఆయన ఓ మ్యాగజైన్‌లో ప్రచురితమైన కథనంగా ఆధారంగానే మాట్లాడారని వివరించారు.



## ఎంజేపీటీలోని విద్యార్థులకు వైద్య పరీక్షలు

చౌటుప్పల్.ఫిబ్రవరి 02. క్రైమ్ మిర్రర్ : చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల, కళాశాలలో సోమవారం ఆర్.బి.ఎస్.కే చెందిన వైద్యులు ప్రిన్సిపాల్ బి శిరీష ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి సమస్యలు ఉన్నవారికి మందులను అందజేశారు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎంజేపీటీ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ బి శిరీష,డాక్టర్ ఎం అనిత, ఫార్మసిస్ట్ బి లావణ్య, ఏఎన్ఎం ఏ పద్మ, పాఠశాల హెచ్ ఎస్ లు అరుణ,శశికళ పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో టి హెచ్ ఆర్ పంపిణి



**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల గ్రామంలోని మూడవ అంగన్వాడీ కేంద్రంలో టి హెచ్ ఆర్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంటాల వనజ శ్రీనివాస్, అంగన్వాడి టీచర్ అనిత, ఆశా వర్కర్ మంగ, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## నరవణె పుస్తకంలోని వ్యాఖ్యల ఉల్లేఖన

### లోక్‌సభలో రాహుల్ ప్రసంగంపై గందరగోళం

### అడ్డుకున్న మంత్రులు రాజ్‌నాథ్, అమిత్ షా

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 2: రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా లోక్‌సభలో సోమవారంనాడు గందరగోళం తలెత్తింది. విపక్ష నేత రాహుల్ గాంధీ తన ప్రసంగంలో ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణెళి రాసిన పుస్తకంలోని ఒక వాక్యాన్ని ప్రస్తావించడంతో గందరగోళం చెలరేగింది. వెంటనే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రాహుల్ ప్రసంగాన్ని అడ్డుకున్నారు. నరవణెళి పుస్తకం ఇంకా పబ్లిష్ కాలేదని, ప్రచురితం కాని పుస్తకం నుంచి వ్యాఖ్యలను పార్లమెంటరీ ప్రొసీడింగ్స్‌లో ఎలా ప్రస్తావిస్తారని నిలదీశారు. సబ్జెక్ట్‌పై మాట్లాడాలన్నారు. రాజ్‌నాథ్ సింగ్ లేవనెత్తిన అభ్యంతరాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సమర్థించారు. 'మ్యాగజైన్ ఏదైనా రాయవచ్చు. పుస్తకం అధికారికంగా ప్రచురితం కానప్పుడు దానికి విశ్వసనీయత ఉండదు' అని అన్నారు. విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ రాహుల్ మాట్లాడటం సరికాదన్నారు. పార్లమెంటరీ విధివిధానాలను పాటించాలని సూచించారు. దీంతో స్పీకర్ జోక్యం చేసుకుని ఆ పుస్తకం ఎక్కడుందో చూపించాలని అడిగారు. ప్రతిపక్ష నేతగా మీరు ఆరోపణలు చేస్తున్నారే కానీ సభ నిబంధనలను పాటించడం లేదన్నారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు. దీంతో రాహుల్ వెంటనే స్పందించారు. 'ఏమి మాట్లాడమంటారో దయచేసి మీరే చెప్పండి' అన్నారు. దీనిపై స్పీకర్ వెంటనే జవాబిచ్చారు. నేను మీ సలహాదారుని కాదు. స్పీకర్‌గా సభ సజావుగా సాగేలా చూడటం నా బాధ్యత. నిర్దేశిరచిన సబ్జెక్ట్ మీదే చర్చ ఉండాలి' అన్నారు. దీంతో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.